ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

గురువారం 11, సెప్టెంబర్ 2025    16 పేజీలు




16వ పేజీలో...

## తెలంగాణ పోరాట స్ఫూర్తికి ప్రతీక వీరవనిత చాకలి ఐలమ్మ

కలెక్టర్ జితేష్ వి. పాటిల్





2వ పేజీలో...

# భద్రాద్రి దేవస్థానంలో బట్టబయలైన భవాని భాగోతం

### నిర్గంత పోయిన రామ భక్తులు

- దేవస్థానంలో నడుస్తున్న లంచాల ట్రెండ్
- దేవాదాయ శాఖ అధికారికి ముడుపు ముట్ట చెప్పిన భవాని
- కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన సదరు అధికారి
- విచారించి చర్యలు తీసుకోవాలని ఈవోకు కమిషనర్ ఆదేశం
- మరల పునరావృతమైతే చర్యలు తప్పవని ఈవో ఆగ్రహం

**భద్రాచలం ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో ఏఈఓ లంచాల ట్రెండ్ నడుస్తుంది. గతంలో ఒక ఏఈఓ ఒక సత్రం నిర్మాణానికి సహకరిస్తానని దానికి ఐదు లక్షలు అవసరమవుతాయని సేకరించి.. నిర్మాణ పనులకు అనుమతులు ఇవ్వడంలో జాప్యం చేస్తుండగా సదరు సత్రం నిర్మింపదలచిన వారు ఆగ్రహం వ్యక్తం చేసి విషయాన్ని వెలుగులోకి తీసుకువచ్చారు. దీంతో విచారించిన ఈవో, దేవాదాయ శాఖ అధికారులు నగదు తీసుకున్న ఏఈఓపై వేటు వేయగా... కొన్నాళ్లు సస్పెండ్ గురైన ఆ ఏఈఓ మరల అదే స్థానంలో విధుల్లో చేరారు. ఈ ఘటన మరువక ముందే మరో ఎఇఓ బాగోతం మరలా తీవ్ర సంచలనంగా మారింది.

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో సహాయ కార్యనిర్వహణాధికారిగా విధులు నిర్వహిస్తున్న భవాని రామకృష్ణ అనే వ్యక్తి తనను డిప్యూటీ కార్యనిర్వహణాధికారిగా పదోన్నతి ప్రక్రియని వేగవంతం చేసేందుకు దేవాదాయ శాఖ హెడ్ ఆఫీస్ లోని బి మరియు సి సెక్షన్లకు పర్యవేక్షకుడిగా విధులు నిర్వహిస్తున్న బాబు శంకర్ అనే అధికారికి 23.03.2025న రూ. 20,000లను 9949989987 నుండి బదిలీ చేశారు. వెంటన ఆగ్రహించిన సదరు పర్యవేక్షకుడు



2వ పేజీలో...

# 21 నుంచి మావోయిస్టు స్థాపనా వార్షికోత్సవాలు

- ప్రజలు విప్లవ స్ఫూర్తితో నిర్వహించండి
- మావోయిస్టు కేంద్ర కమిటీ పేరిట లేఖ విడుదల

**చర్ల ప్రభాతవార్త :** సిపిఐ మావోయిస్టు 21 స్థాపన వార్షికోత్సవాలను సెప్టెంబర్ 21 నుండి 27 వరకు దేశవ్యాప్తంగా విప్లవస్ఫూర్తితో నిర్వహించండి అంటూ ఆ పార్టీ కేంద్ర కమిటీ పేరిట లేఖ విడుదల చేశారు. గత సంవత్సరం విప్లవ ప్రతిఘాతక ఖికగార్ఖి యుద్ధాన్ని ప్రతిఘటిస్తూనే పార్టీ 20వ వార్షికోత్సవాలను ఉత్సాహంగా జరుపుకున్నామని, ఆ వార్షికోత్సవాల సందర్భంగా యావత్తు పార్టీకి, విప్లవోద్యమానికి కేంద్రకమిటీ నిర్దేశించిన కర్తవ్యాల సాధనకు గత సంవత్సర కాలంగా కగార్ యుద్ధాన్ని



16వ పేజీలో...

# పారదర్శకంగా గ్రామ పరిపాలనా అధికారుల కౌన్సిలింగ్

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- గ్రామ పరిపాలనా అధికారులకు పోస్టింగ్‌లు
- పోస్టింగ్

**ఖమ్మం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** పైరవీలకు, ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా మెరిట్ పద్ధతిలో గ్రామ పరిపాలనా అధికారులకు కౌన్సిలింగ్ చేపట్టి, పోస్టింగ్ ఉత్తర్వులు జారీచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామ పరిపాలనా అధికారులకు నిర్వహించిన కౌన్సెలింగ్ కు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, రెవెన్యూ వ్యవస్థ పటిష్టానికి ప్రభుత్వం గ్రామాల్లో గ్రామ పరిపాలనా

## భద్రాద్రి దేవస్థానంలో బట్టబయలైన భవాని బాగోతం

**(మొదటి పేజీ తరువాయి..)**

ఆ నగదును తిరిగి పంపించి కమిషనర్ కు ఫిర్యాదు చేశాడు.

వెంటనే స్పందించిన దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ మరియు ఐ /సి అసిస్టెంట్ కమిషనర్ (హెచ్ ఓ) టి. వెంకటేష్ విచారించి చర్యలు తీసుకోవాలని భద్రాద్రి దేవస్థానం కార్యనిర్వహణాధికారికి ఆదేశాలు జారీ చేశారు.

విచారించిన దేవస్థాన కార్యనిర్వాహణాధికారి గతంలో దేవస్థానం కానీ,దేవస్థాన ఆదాయానికి గాని నష్టం కలిగేలా ప్రవర్తించకపోయినప్పటికీ, ప్రధాన కార్యాలయ ఉద్యోగులతో అనుచితంగా, ఆర్థిక వ్యవహారాలపై అమర్యాదగా వ్యవహరించడం పట్ల చర్యలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ సర్వీసును, కుటుంబ శ్రేయస్సు ను దృష్టిలో పెట్టుకొని చివరి అవకాశం ఇస్తున్నామని, మరల ఇటువంటి ఘటనలు పునరావృతం అయితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

కాగా విషయం దావాళంగా సామాజిక మాధ్యమాల్లో వ్యాపించడంతో రామభక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భద్రాద్రి దేవస్థానం ఉద్యోగుల నియామకాల్లో లంచాల ట్రెండ్ నడుస్తుందని మండిపడ్డారు. ఇటువంటి అధికారులపై ముందు నుంచి టాస్క్ ఫోర్స్ లేదా ఏసీబీ స్థాయి వంటి ఒక శాఖను నియమించి ఆకస్మిక తనిఖీలు చేసి ఇటువంటి వారి ఆటలకు స్వస్తి చెప్పి దేవస్థాన ప్రతిష్టతను కాపాడాలని కోరుతున్నారు.

## 21వ నుండి మావోయిస్టు స్థాపనా వార్షికోత్సవాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

విఫలం చేసేందుకు పార్టీ, పీ.ఎల్.జీ.ఏ., స్థానిక నిర్మాణాలు అత్యంత సాహసోపేతంగా, దృఢసంకల్పంతో కృషి చేస్తున్నాయని, ఈ కృషిలో పాల్గొన్న పార్టీ శ్రేణులకు, పీ.ఎల్.జీ.ఏ. బలగాలకు, ప్రజా నిర్మాణాల కార్యకర్తలకు, అన్ని రంగాల నాయకులకు, విప్లవ ప్రజానీకానికి, విప్లవ శ్రేయోభిలాషులకు మన కేంద్రకమిటీ విప్లవాభినందనలు తెలియజేస్తోందని పేర్కొన్నారు. ఈ సంవత్సరకాలంలో నూతన ప్రజాస్వామిక విప్లవ లక్ష్య సాధన కోసం కృషి చేస్తూ, కగార్ యుద్ధాన్ని ప్రతిఘటిస్తూ పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బసవరాజు (నంబాల కేశవరావు), కేంద్రకమిటీ సభ్యులు కామ్రేడ్స్ చలపతి, వివేక్, ఉదయ్ లు, రాష్ట్రకమిటీ కామ్రేడ్స్ శర్మ (జగ్జీత్ సింగ్ సోహల్), గౌతం, మధు (సజ్జా వెంకట నాగేశ్వరరావు), జయ, రూపేష్, నీతి, కార్తిక్, చైతే,గుడ్డు, సత్యం, అలోక్, పాపన్న, మధు (ఏగోళపు మల్లయ్య), భాస్కర్, జగన్, అరుణ, విజయ్ లు అమరులయ్యారు. ఇదే కాలంలో జిల్లాకమిటీ/కంపెనీ పార్టీ కమిటీ కామ్రేడ్స్ 26 మంది, ఏరియా కమిటీ/ప్లాటూన్ పార్టీ కమిటీ కామ్రేడ్స్ 86 మంది, పార్టీ, పీఎల్.జీ.ఏ. సభ్యులు 152 మంది, స్థానిక నిర్మాణాల సభ్యులు, విప్లవ ప్రజలు 38 మంది, వివరాలు తెలియని కామ్రేడ్స్ 43 మంది వున్నారు. మొత్తం 366 మంది కామ్రేడ్స్ అమరుల య్యారని, ఫిలిప్పీన్స్ కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటీ సభ్యుడు, నేషనల్ డెమోక్రటిక్ ఫ్రంట్ ఆఫ్ ఫిలిప్పీన్స్ నాయకుడు కామ్రేడ్ లూయి జలందానీ జూన్ 7న 90 ఏళ్ల వయసులో అనారోగ్యంతో అమరుడయ్యాడని, ఈ సంవత్సరకాలంలో ప్రపంచ విప్లవంలో భాగంగా వివిధ దేశాల్లో కొద్దిమంది విప్లవ నాయకులు, సభ్యులు అమరులయ్యారని, ఈ అమరులందరికీ కేంద్రకమిటీ వినమ్రంగా శ్రద్ధాంజలి ఘటిస్తున్నదని తెలిపారు. అమరుల ఆశయ సాధనకు దృడ సంకల్పంతో కృషి చేస్తామని వెల్లడించారు. సామ్రాజ్యవాదాన్ని, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ వర్గాన్ని, భూస్వామ్య వర్గాన్ని అధికారం నుండి కూలదోయడం ద్వారా దేశంలో దోపిడి, పీడనలు లేని నూతన ప్రజాస్వామిక వ్యవస్థను, సోషలిజాన్ని నెలకొల్పడం కోసం సాగుతున్న నూతన ప్రజాస్వామిక విప్లవంలో భాగస్వాములు కావాల్సిందిగా అశేష ప్రజానీకానికి పిలుపునిస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా.. మన పార్టీని, విప్లవోద్యమాన్ని నిర్మూలించే దుష్టలక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న ఖఆపరేషన్ కగార్ఖ విప్లవ ప్రతిఘాతక యుద్ధాన్ని తిప్పికొడుదాం.... ప్రజాపునాదిని, స్వీయాత్మక శక్తులను పెంచుకుంటూ పార్టీని, పీ.ఎల్.జీ.ఏ.ను, ప్రజా నిర్మాణాలను/ఐక్యసంఘటనను, విప్లవోద్యమాన్ని కాపాడుకుందాం... నష్టాలను నివారించు కుందాం.... లొంగుబాట్లను, విప్లవ ద్రోహాన్ని వ్యతిరేకిద్దాం.... పీడిత ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు దృఢంగా పోరాడుదాం.... శత్రువుకు అభేద్యంగా పార్టీని తీర్చిదిద్దు కుందాం... నిరంతరం పెంపొందే ప్రజాపు నాదిపై ఆధారపడి శక్తిమేరకు గెరిల్లాయుద్ధాన్ని కొనసాగిద్దాం.... సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ, భూస్వామ్య వ్యతిరేక వర్గపోరాటాన్ని తీవ్రతరం చేద్దాం....బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడుదాం...మార్క్సిజంలెనినిజంమావోయిజం వర్ధిల్లాలి... భారత నూతన ప్రజాస్వామిక విప్లవం వర్ధిల్లాలి... ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం (పీ.ఎల్.జీ.ఏ.) వర్ధిల్లాలి.... అంటూ నినాదాలు లిఖించారు.

# చాకలి ఐలమ్మ స్ఫూర్తితో భూ పోరాటాలు చేద్దాం

### కొత్తపల్లి రేణుక సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి.

*సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:*

చాకలి ఐలమ్మ స్ఫూర్తితో భూ పోరాటాలు చేయాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక అన్నారు. భూమి,భుక్తి,విముక్తి కోసం పోరాడిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ చిట్యాల (చాకలి) ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కుడ కుడ లెనిన్ నగర్ లో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం పీడిత ప్రజల విముక్తి కోసం ఎర్ర జెండా పట్టి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కొంగు నడుముకు చుట్టి,

రోకలిగొండ చేతబట్టి తన భూమిని కాపాడుకునేందుకు కమ్యూనిస్టుల సాయంతో విసునూరు దొర రామచంద్రారెడ్డిని ఆయన అనుచరులని ఉరికించుకుంటూ కొట్టిన వీర నారీమణి చిట్యాల ఐలమ్మ అని అన్నారు. ఆమె పోరాట స్ఫూర్తిని సూర్యపేట జిల్లాలో కొనసాగిస్తూ ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను వెలికిదీసి నిరుపేదలకు సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఎర్రజెండాలు పాతి పంచుతామని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సూర్యాపేట జిల్లాలో ప్రభుత్వ భూములు మొత్తం కబ్జాకు గురయ్యాయి అని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కబ్జాకు గురైన భూములను వెలికితీసి పేదలకు పంచుతామని హామీ ఇచ్చారు కానీ ఈరోజు వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు అన్నారు.

మా పోరాట ఫలితంగా కుడ కుడ 126 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో కబ్జాదారులను కలెక్టర్ గారు ఖాళీ చూపించారు అన్నారు.అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను వెలికితీసి ప్రభుత్వ అవసరాలకు లేదా పేదలకు ఉపయోగపడేలా పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, పిఓడబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి సంతోషి మాత,కోశాధికారి మోటకట్ల జయమ్మ, టియుసీఐ నాయకులు పుప్పాల అంజయ్య, గంట జలేందర్, బాలస్వామి, ఐతరాజు పద్మ,గౌరమ్మ, రహమతి, మీనాక్షి, పద్మ, పర్వీన్,శ్రీదేవి, ధనలక్ష్మి, ఉపేంద్ర పాల్గొన్నారు.

### స్థానిక సంస్థల ఎన్నికలను వెంటనే నిర్వహించాలి

### నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు డిమాండ్

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను వెంటనే నిర్వహించాలని నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం నేలకొండపల్లి లోని కర్నాటి కృష్ణయ్య భవనం నందు స్థానిక విలేకరులతో మారిశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న గ్రామాలలో గ్రామ పంచాయతీలకు పాలకవర్గాలు లేకపోవటం వగ్రామాలలో పరిపాలన అస్తవ్యస్తమైందని అన్నారు. గ్రామ పంచాయతీకి వచ్చే నిధులు రాక గ్రామ వ్యవస్థ కుంటిపడిపోయిందని చెప్పారు. గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ పాలన ఏర్పడిన తర్వాత ఎవరికి ఏం చెప్పాలో తెలియని స్థితిలో గ్రామ ప్రజలు ఉన్నారని అన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శుల పై ఆర్థిక భారం పడడంతో అప్పుల పాలౌవుతున్నారని ఆయన చెప్పారు. నిధులు లేక గ్రామలలో పారిశుద్ధ్య కార్మికుల జీతాలు లేక, గ్రామలలో వీధిలైట్లు కొరత, పారిశుద్ధం కొరత ఎక్కువగా ఉన్నదని అన్నారు. ఇప్పటి వరకు ఎలక్షన్స్ జరపక పోవడం ప్రభుత్వ నిరక్ష ్యమ్లని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి గ్రామ పంచాయతీ ఎలక్షన్స్ జరిపించి గ్రామాలలో మంచి పాలన జరిగే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

## వెలుగు పల్లి లో అనుమతి లేకుండా నడుస్తున్న క్లినిక్ సీజ్

*తుంగతుర్తి . సెప్టెంబర్ 10. ప్రభాత వా*

అనుమతులు లేకుండా నడిపిస్తున్న క్లినిక్ ను జిల్లా వైద్యాధికారులు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి సీజ్ చేశారు. మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలోఎలాంటి అనుమతులు లేకుండా సర్గం సంపత్



కుమార్ శ్రీ సంజీవని మెడికల్ అండ్ జనరల్ స్టోర్ నడిపిస్తున్నట్లు తమకు సమాచారం రావడంతో తనిఖీ నిర్వహించామనీ జిల్లా వైద్యాధికారి డాక్టర్ జయ మనోరి ,డాక్టర్ జి చంద్రశేఖర్ తెలిపారు. సంపత్ కుమార్ తమ అర్హతకు మించి ఇంజక్షన్లు గ్లూకోజులు రోగులకు అందిస్తున్నట్లు గుర్తించామని తెలిపారు అనధికారికంగా చికిత్స చేయడం నేరమని అన్నారు రిజిస్టర్లను రిఫరల్ స్లిప్పులను స్వాధీనం చేసుకొని క్లినిక్ ను సీజ్ చేసినట్లు తెలిపారు. ఎవరైనా అనుమతులు లేకుండా వైద్యసేవలు అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అమ్మతులు లేకుండా నడిపిస్తే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎంహెచ్ఎన్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాజియా తబాస్సుం ,జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆశ్రిత తదితరులు పాల్గొన్నారు.

## యూరియ కొరకు రైతుల చెప్పులు క్యూలో

*జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్10:(ప్రభాత వార్త)*



అర్వపల్లి గ్రామంలో జాజిరెడ్డిగూడెం మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము ముందు రైతులు బుధవారం యూరియ కోసం తెల్లవారుజాము నుండే చెప్పులు లైన్లో ఉంచి పడిగాపులు కాశారు ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ వెయ్యి మందికీ ఒక లారీ లోడ్ యూరియ వస్తే ఎట్లా సరిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా సరిపడా యూరియ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

*జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్10:(ప్రభాతవార్త )*

జాజిరెడ్డిగూడెంలో రజక సంఘము ఆధ్వర్యంలోతెలంగాణ సాయుధ పోరాటంలోతెగువచూపి భూస్వాముల బానిసత్వంనుంచి విముక్తి కల్పించిన చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జాజిరెడ్డిగూడెం జంక్షన్లో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారుఈ కార్యక్రమం లో ఆంజనేయులు, తాడూరి యాదగిరి,మురళి, భద్రయ్య, సత్యనారాయణ, ఉపేందర్ మరియు వివిధ పార్టీల నాయకులు కూర శంకర్, వల్లాల సత్యనారాయణ, బింగి రమేష్, కృష్ణమూర్తి, శిగ శ్రీనివాస్, నర్సింగ హరీష్, శ్రీకాంత్ పాల్గొన్నారు



## అడపా అనిల్ చౌదరి పరామర్శలు



*తల్లాడ, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త*

మండల పరిధిలోని నూతనకల్ గ్రామంలో పలు కుటుంబాలను జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు అడపా అనిల్ చౌదరి పరామర్శించారు. ఇటీవల కళ్యాణపు వెంకటయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆయన్ను పరామర్శించారు. అలాగే బలవంతపు సుందరరావును పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వీరబాబు, ప్రసాద్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## నూతనకల్‌లో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



*తల్లాడ, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త*

మండల పరిధిలోని నూతనకల్ గ్రామంలో వ్యాధులు ప్రబలుతుండగా పంచాయితీ ఆధ్వర్యంలో రోడ్ల వెంట బ్లీచింగ్ చల్లారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు అడపా అనిల్ తన అనుచరులతో కలిసి బ్లీచింగ్ చల్లించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

## పింజరమడుగులో ముమ్మరంగా క్లోరినేషన్

*కామేపల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం పింజరమడుగు పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో మంచినీటి వనరులలో బుధవారం ముమ్మరంగా క్లోరినేషన్ నిర్వహించారు. వర్షాకాలం దృష్ట్యా స్థానిక పంచాయతీ కార్యదర్శి గోపిక సారథ్యంలో పంచాయతీ సిబ్బంది మంచినీటి వనరులలో క్లోరినేష న్ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి గోపిక మాట్లాడు తూ వర్షాకాలం దృష్ట్యా ప్రజలు తమ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని, తాజా ఆహార పదార్థాలు తీసుకో వాలని కోరారు. పరిశుభ్రతను పాటించి వ్యాధులను తరిమేసి ఆరోగ్యంగా ఉండి ఆనందంగా జీవించాలని కోరారు. సీజన ల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాల ని అన్నారు. ఈ కార్యక్రమంలో లోకల్ పంప్ ఆపరేటర్ మల్లెంపాటి వెంకటేశ్వర్లు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిపిఓగా కన్నమాల శ్రీనివాసరావు

*కామేపల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:*

కామేపల్లి తాసిల్దార్ కార్యాలయంలో రికార్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న కన్నమాల శ్రీనివాసరావు జీపీవో గా నియమితుల య్యారు. ఇటీవల నిర్వహించి న పరీక్షల్లో ఉత్తీర్ణతను సాధించారు. బుధవారం నిర్వహించిన కౌన్సి లింగ్ లో సింగరేణి మండలం కోమట్ల గూడెం జి పివో గా నియమితులయ్యారు. దీంతో శుక్రవారం ఆయన అక్కడ బాధ్యతలను చేపట్టను న్నారు. రికార్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న శ్రీనివాసరావు జీపీవో గా నియమి తులు కావడం పట్ల మండల, గ్రామ ప్రజలు, రెవిన్యూ సిబ్బంది, అధికారు లు, ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. బాధ్యత గా పనిచేసి జిపిఓ వృత్తికే వన్నె తెస్తానని ఈ సందర్భంగా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

## పిడుగుపాటుకు గురై రైతు మృతి !!

*మధిర సెప్టెంబర్ 10 ప్రభాతవార్త*

మిరప తోటలో అరక తో పైపాటు పనులు చేస్తున్న క్రమంలో పిడుగు పడి రైతు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు స్పృహ తప్పి పడిపోయిన సంఘటన మడుపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గడిపూడి భద్రరావు (56)అనే రైతు తన పొలంలో మిరప పంటకు పై పాటు పనులు చేస్తున్నాడు. ఈ క్రమంలో ఒకసారిగా మేఘావృతమైన వాతావరణం ఉరుములు మెరుపులతో వర్షం కురవడం అదే క్రమంలో పిడు గు పడటంతో పొలంలో పనులను పర్యవేక్షిస్తూ ఫోన్ మాట్లాడుతున్న రైతు భద్ర రావు పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. పై పాటు పనులు చేస్తున్న సరిహద్దు గ్రామం శివపురంకు చెందిన అజ్మీరా బాలాజీ ఒక్కసారిగా స్పృహ తప్పి పడిపోయాడు. ఇతన్ని హుటాహుటిన మధిర లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఇతనికి ప్రాణాపాయం ఏమీ లేదని వైద్యులు తెలుపినట్లు గ్రామస్తులు తెలిపారు . బుధవారం ఉదయం నుండి వాతావరణం పొడిగా ఉండటంతో పై పాటు పనులు చేపించేందుకు వెళ్లిన రైతు మృత్యువాత పడడంతో రైతు కుటుంబంలో విషాదం నెలకొంది. మృతి చెందిన భద్ర రావు కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## రాంపురంలో పిడుగుపాటుకు గేదె మృతి

*చుంచుపల్లి, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:*



మండల పరిధిలోని రాంపురం గ్రామంలో బుధవారం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడింది. గ్రామంలో పిడుగు పడి గ్రామానికి చెందిన కట్టా సతీష్ కు చెందిన పాడి గేదె చనిపోయింది . పిడుగు పడటం వల్ల గ్రామంలోని పలు ఇళ్లలో టీవీలు , ఫ్యాన్లు కాలిపోయాయి. ఇళ్లలో సైతం నీళ్లు చేరాయి రోడ్లు వాగులు తలపించాఇ డ్రైనేజీ వస్తే సరిగా లేక పలు గ్రామాల్లో రోడ్లపై నీరు చేరి ప్రవహించింది.

## నల్లబెల్లం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్.



ఖమ్మం : నగరంలోని గాంధీ చౌక్ ప్రాంతంలో నల్ల బెల్లం తరలిస్తున్న ఓ వ్యక్తిని బుధవారం ఖమ్మం ఎక్సైజ్ స్టేషన్ 2 పోలీసులు అరెస్టు చేశారు. డోర్నకల్ పులవాగు తండా కు చెందిన భూక్య లక్ష్మణ్ అనే వ్యక్తి టాటా ఏస్ వాహనంలో 560 కేజీల నల్ల బెల్లం, 20 కేజీల పటికు, ఐదు లీటర్ల ఐడీ లిక్కర్ ను తరలిస్తుండగా అతడిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసినట్లు ఖమ్మం ఎక్సైజ్ స్టేషన్ 2 సిఐ తెలిపారు

## పిడుగుపాటుకి యువకుడు మృతి

### కుటుంబానికి సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యే సండ్ర.

*.. సత్తుపల్లి సెప్టెంబర్10*



పొలంలో పశువులు మేపుతూ ఉన్న వ్యక్తిపై పిడుగు పడటంతో మృతి చెందిన సంఘటన సత్తుపల్లి మండలం సత్యనారాయణపురం గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపినవివరాలు ప్రకారం సత్తుపల్లి మండలం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన ధారావత్ భాష, కాంతం దంపతుల కుమారుడు మహేష్ పొలంలో పశువులను మేపుతూ ఉండగా బుధవారం వచ్చిన వర్షం గాలి దుమ్ములు ప్రభావం మూలంగా ఆకస్మికంగా పిడుగు పడటంతో మహేష్ ను కుటుంబీకులు హుటావోటీనా సత్తుపల్లి హాస్పటల్ కు తీసుకురావడం జరిగింది. వైద్యులు పరీక్షి ంచటంతో మహేష్ పిడుగు పడి అప్పటి కె మృతి చెందినట్లుగా నిర్ధారించారు. సాధారణ కుటుంబానికి చెందిన మహేష్ మృతితో తల్లిదండ్రులు, బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు. మహేష్ మృతదేహాన్ని సత్తుపల్లి ప్రభుత్వ హాస్పిటల్లోనే మార్చురీ గదిలో ఉంచారు. కుటుంబానికి సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యే... మండల పరిధిలోని సత్యనారాయణపురం గ్రామానికి చెందిన ధారావత్ మహేష్ పిడుగుపాటు కి గురై మృతి చెందిన విషయం మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ద్వారా తెలుసుకున్న సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చరవాణి ద్వారా కుటుంబ సభ్యులను పరామర్శించారు. మంచి వ్యక్తిత్వం గల యువకుడిగా మహేష్ గతంలో తన క్యాంపు కార్యాలయంలో పనిచేశాడని ఈ సందర్భంగా సండ్ర గుర్తు చేశారు. యువకుని అకాల మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఇలాంటి అనూహ్య ఘటనలు జరగకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రభుత్వం తగిన ఆర్థిక సాయం అందించాలని ఆయన కోరారు. మహేష్ మృతి పట్ల మాజీ మున్సిపల్ చైర్మన్ కే మహేష్, షేక్ సాంద్ పాషా, అద్దంకి అనిల్, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, గుండ్ర రఘు మేకల నరసింహారావు మిద్దె శీను తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

## వేధింపులకు ఒంటరి మహిళ మృతి

*క్తల్లూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవా*



క్తల్లూరు మండలం కప్పల బంధం గ్రామానికి చెందిన మంచినీళ్ళ సరోజిని అదే గ్రామానికి చెందిన కంటిపూడి యోహాన్ తో సుమారుగా గత నాలుగు సంవత్సరాలుగా సహజీవనం చేస్తుంది. కంటిపూడి యోహాన్ బాధితురాలిని శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా తీవ్ర వేధింపులకు గురి చేస్తుండగా తట్టుకోలేక గడ్డి మందు తాగింది. చికిత్స పొందుతూ ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించినట్లు ఎస్సై హరిత తెలిపారు. మృతురాలి తమ్ముడు తేళ్లూరు గోపాలరావు ఫిర్యాదు మేరకు కల్లూరు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## నేరాలు-దారుణాలు

## పిడుగు పడి యువ రైతుకు తీవ్ర గాయాలు

*కామేపల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:*



కామేపల్లి మండలం కొమ్మినేపల్లి పంచా యతీ పరిధిలోని మిర్చి తోటలో పిడుగు పడి అదే గ్రామానికి చెందిన రైతు తీవ్రం గా గాయపడ్డాడు. అందుకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉ న్నాయి. కొమ్మినేపల్లి గ్రామానికి చెందిన యువ రైతు గుగులోత్ బావ్ సింగ్ (40) తన మిర్చి తోటలో బుధవారం కూలీలతో సాగు చెట్లు వేయిస్తుండగా వర్షం కురి సింది. దీంతో ఇంటికి చేను నుండి బయ లుదేరి వెళ్తుండగా అతని సమీపంలో పి డుగు పడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో స్థానికులు వెంటనే అతనిని 108 వాహనం లో ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికిచికిత్స నిమిత్తం తరలించారు. పిడుగుపా టు సంఘటన పట్ల గ్రామస్తులు తీవ్ర విచారంను వ్యక్తం చేశారు. కాగా బాధిత కుటుంబాన్ని గ్రామ పెద్దలు బానోత్ నర సింహ నాయక్ పరామర్శించారు.

## రైతుల భూముల సమస్యలను భూ భారతిలో తక్షణమే పరిష్కరించాలి

*కామేపల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:*



రైతుల అన్ని రకాల భూ సమస్యలను భూ భారతి చట్టం ద్వారా వెంటనే పరిష్కరించాలని సిపిఎం మాజీ మండల కార్యదర్శి బాదావత్ శ్రీను డిమాండ్ చేశారు. బుధవారం కామేపల్లి మండ లంలోని కామేపల్లి, ఊటుకూరు గ్రామాల లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులను కలిసి సర్వే నిర్వహించారు. ఈ సందర్భం గా శ్రీను మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని అమలు చేసి రెండు సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు ఆ పోర్టల్ ఓపెన్ చేయలేదని అన్నారు. తమ తాతల కాలం నుండి అసైన్మెంట్ భూములు సాగు చేసుకుంటున్న రైతులకు తక్షణమే పట్టాలు చేయాలని విజ్ఞప్తి చేశారు. మండలంలోని 24 గ్రామ పంచాయతీలకు సంబంధించిన రైతులు ఎప్పటినుంచో తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. రైతుల భూముల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ గురువారం కామేపల్లి తాహసిల్దార్ కార్యాలయం ముందు రైతులతో ధర్నా నిర్వహిస్తున్నా మని హెచ్చరించారు. మండలంలోని అన్ని గ్రామాల రైతులు ఈ ధర్నాకు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు లావుడియా బావ్ సింగ్, రామకృష్ణ, బాబు, కొర్ర టీక్లా, హరి తదితరులు పాల్గొ న్నారు.

## ఎస్సై సాయికుమార్ బదిలీ

### నూతన ఎస్ఐగా ఎన్.వీరేందర్ నియామకం

*కామేపల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:*



కామేపల్లి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ గా ఎన్. వీరేందర్ నియమితులయ్యారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై బి. సాయికుమార్ ఖమ్మంకు వి ఆర్ కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో సత్తుపల్లిలో పనిచేస్తు న్న ఎన్. వీరేందరు నియమిస్తూ జిల్లా పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో నూతన ఎస్ఐ బాధ్యత లు చేపట్టనున్నారు.

## లక్ష్మయ్య మృతి తీరని లోటు

*కామేపల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం పింజరమడుగు గ్రామంలో గుజ్జర్లపూడి లక్ష్మయ్య ( పోస్ట్)మృతి తీరని లోటు అని మండల కాం గ్రెస్ అధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ మాలోత్ సరిరామ్ నాయ క్, కామేపల్లి సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్ల పూడి రాంబాబు, మాజీ ఎంపిటిసి సభ్యు లు రామ్ రెడ్డి జగన్నాథ్, రెడ్డి నల్లమోతు లక్ష్మయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు తోట కూరి శివయ్య అన్నారు. బుధవారం నిర్వ హించిన లక్ష్మయ్య దశదిన కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. లక్ష్మయ్య మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో భాను ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# మెమో అమ్మకం - రూ.1000కి భవిష్యత్తు?

**- ఉపాధ్యాయుల దందా బహిర్గతం**

**- బలవంతపు వసూళ్ల కబంధం**

**- విద్యార్థుల కన్నీటి మెమో**

**- ఉత్తమ అవార్డు - దందా గ్యారంటీ?**




**చంద్రుగొండ ప్రభాతవార్త :**

చంద్రుగొండ హైస్కూల్లో మెమోకు డబ్బులే ఎంట్రీ టికెట్ అయింది. వందలాది విద్యార్థుల నుండి 200 నుంచి 1000 రూపాయల వసూళ్లు చేస్తూ కొందరు ఉపాధ్యాయులు దందా నడిపుతున్నారనే ఆరోపణలు వెలుగుచూస్తున్నాయి. డబ్బులు లేకపోతే మెమోలు ఇవ్వబోమంటూ కన్నీటి పర్యంతం చేస్తున్న విద్యార్థుల ఆవేదన ఇప్పుడు మండలమంతా చర్చనీయాంశమైంది. ఇదే సమయంలో ఆ పాఠశాలలో బలవంతపు వసూళ్లు చేసిన వారే "ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం విద్యార్థులు, తల్లిదండ్రులను మరింత కలచివేసింది. వివరాల్లోకి వెళితే...

చంద్రుగొండ మండలం చంద్రుగొండ ప్రధాన సెంటర్ ప్రక్కనే ఉన్న హైస్కూల్లో వందల మంది విద్యార్థులు కు కనీస వాష్రూమ్స్ .. సరైన వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న అదే పాఠశాలలో పదుల సంఖ్యలో ఉపాధ్యాయులు ఉన్న పాఠశాలలో ఉన్న సమస్యలను పట్టించుకోరు కానీ విద్యార్థుల నుండి బలవంతపు వసూళ్లలో మాత్రం మండలంలో మొదటి స్థానం సాధించారు. గత కొన్ని సంవత్సరాల నుండి పాఠశాల డెవలప్మెంట్ వంకతో పదో తరగతి చదివిన విద్యార్థుల నుండి బలవంతపు వసూళ్లకు తెర లేపారు అందులో భాగంగానే గత సంవత్సరం 10వ తరగతి చదివిన విద్యార్థులు పదవ తరగతి పాసై మెమో ల కోసం వచ్చిన విద్యార్థుల నుండి 200 రూపాయలు ఇస్తేనే మీ మెమో ఇస్తాం లేకుంటే లేదు అంటూ తెలపడంతో గంటల తరబడి పాఠశాల ఆవరణంలోనే విద్యార్థులు వేచి చూస్తున్నారు కాస్త డబ్బులు ఉన్న విద్యార్థులు ఉపాధ్యాయులు అడిగిన డబ్బులను ఇచ్చి తమ మెమోలు తీసుకెళ్లగా అందులో కొందరిని మాత్రం మీరు గత సంవత్సరం ఫేర్వెల్ పార్టీలో తరగతి గదిలోనే కుర్చీలు బల్లలు ఫ్యాన్లు ధ్వంసం చేశారు అంటూ అందుకుగాను వెయ్యి రూపాయలైనా ఇస్తారా లేక ధ్వంసం చేసిన కుర్చీలైన కొనిస్తారా అంటూ తెలపడంతో ఆ విద్యార్థులు అవాక్కైనారు మేమే కాదు క్లాస్ రూమ్ లో ఉన్న అందర బాధ్యులే కానీ వాళ్ల వద్ద నుండి 200 రూపాయలు మాత్రమే వసూలు చేశారు మమ్మల్ని మాత్రం వెయ్యి రూపాయలు ఇస్తేనే మెమోని ఇస్తామంటూ కన్నీటి పర్యాన్తమవుతూ ఆ విద్యార్థుల సోదరుడు సాయంతో ప్రభాత వార్త దృష్టికి సమాచారం ఇవ్వడంతో పాఠశాల కు చేరుకున్న ప్రభాత వార్త ముందు విద్యార్థులు తమ గోడును వెళ్లబోసుకున్నారు ఎక్కడ లేని విధంగా ఈ పాఠశాలలో బలవంతపు వసూలు చేస్తున్నారని విద్యార్థులు ఆరోపించారు డబ్బులు ఇస్తేనే మీకు మెమో ఇస్తాం లేకుంటే మీకు ఇచ్చేది లేదంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు అన్నారు. 1000 రూపాయలు ఇచ్చే స్తోమత మాకు లేక మిమ్మల్ని ఆశ్రయించాం మని తెలిపారు. దీంతో అదే పాఠశాలలో చదువు బోధిస్తున్న కొందరు ఉపాధ్యాయులు వచ్చి మా మీదనే మీడియాకి కంప్లైంట్ ఇస్తావా అంటూ బెదిరింపులకు దిగినారు మీకు చదువు రాకపోయినా పదో తరగతి పరీక్షల్లో మాస్ కాపీ కి. మీము సహకరించటం వల్లనే మీరు పాస్ అయినారు అంటూ మీడియా ముందే బహిరంగంగానే విద్యార్థులను కొందరు ఉపాధ్యాయులు బెదిరింపులకు దిగడంతో విద్యార్థులు భయాందోళనకు గురైనారు బలవంతపు వసూళ్ల పై ఉపాధ్యాయుని ఆరా తీయుగా మేము బలవంతపు వసూలు ఏమి చేయలేదు పాఠశాల డెవలప్మెంట్ కోసం వారికి తోచినంత ఇవ్వాలని అడిగిన మాట వాస్తవమే అని తెలిపారు కొందరు 200 ఇచ్చారు కొందరు ఇవ్వలేదు మీరు మాత్రం తరగతి గదిలో బల్లాలు కుర్చీలు డ్యామేజ్ చేయడంతో అందుకే వీళ్ళని కుర్చీలు అన్న కొనివ్వండి లేకుంటే వాటికి అయ్యే ఖర్చు అన్న ఇవ్వాలని కోరామన్నారు గత సంవత్సరం లాగలే ఈ సంవత్సరం కూడా పదవ తరగతి పాఠశాల నుండి వెళ్తున్న వారి ఇచ్చిన విరాళాల నుండి పాఠశాల డెవలప్మెంట్ కి వాడుచున్నాము తప్ప అవి మా జేబుల్లోకి ఏమీ రావు అని తెలిపారు విద్యార్థుల నుండి డబ్బులు వసూలు చేయడం అఫీషియల్ గా ఉన్నదా అని అడిగిన ప్రశ్నకు ఉపాధ్యాయులు మాట దాటేస్తున్నారు తప్ప సమాధానం మాత్రం లేదు హైస్కూల్లో అక్రమ వసూళ్లకు పాల్పడ్డ ఉపాధ్యాయులపై జిల్లా ఉన్నత అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు మండల ప్రజలు కోరుచున్నారు పలువురు మాత్రం గత ప్రభుత్వం మే పాఠశాలలు మరమ్మత్తుల కోసం మన ఊరు మనబడి అనే కార్యక్రమంలో లక్షల రూపాయలు ఆయా పాఠశాలలకు నిధులు మంజూరు చేసిన. మీరు వసూళ్లు మాత్రం ఆగడం లేదు అదే పాఠశాలలో 120 మంది విద్యార్థుల నుండి వసూలు చేస్తున్న విషయం ప్రభాత వార్త దృష్టికి రావడంతో ఆ నలుగురు విద్యార్థుల వద్ద నుండి వెయ్యి రూపాయలు తీసుకోకుండానే వారికి మెమోలు ఇచ్చినట్లు సమాచారం.

**- ఫేర్వెల్ పార్టీలో నేను లేను అయినా రూ.1000 ఇవ్వాల్సిందే: విద్యార్థి**



గత సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు జరుపుకున్న ఫేర్వెల్ పార్టీలో నేను లేను ఆ తరగతి గదిలో జరిగిన ఘటనకు నాకు ఎలాంటి సంబంధం లేదు.. ఆ సమయంలో అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నేను ఆ సమయంలో పాల్గొనక పోయిన నువ్వు కూడా వెయ్యి రూపాయలు ఇవ్వాల్సిందే అని ఉపాధ్యాయులు అడుగుచున్నారని తెలిపారు.

ఇట్లాంటి ఉపాధ్యాయులకు అదే పాఠశాలలో మంగళవారం మండలంలో ఎంపికైన 30 మంది ఉత్తమ ఉపాధ్యాయుల కు అవార్డులు ఇచ్చి కార్యక్రమానికి మండలంలో ఒకటి రెండు మినహా అన్ని పాఠశాలు మధ్యాహ్నం నుండే తాళాలు వేసి మండల కేంద్రంలో జరిగే కార్యక్రమంలో దాదాపు అందరూ ఉపాధ్యాయులు పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులని ఘనంగా సన్మానించినారు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకి విలువ లేకుండా ఆఖరికి ఆరు నెలలు సస్పెండ్ అయిన ఉపాధ్యాయుడి కూడా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందజేయడం చూస్తే మండలంలో మంగళవారం జరిగిన ఉత్తమ అవార్డుల పంపిణీ కాదు అది. ఉత్తిత్తి అవార్డుల పంపిణీ అని మండలంలో పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

**- హైస్కూల్లో అక్రమ వసూళ్లపై ప్రధాన ఉపాధ్యాయునీ వివరణ కోరగా**

నేను గత నెల 24న ఈ పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడిగా రావడం జరిగింది గతంలో ఏమి జరిగిందో నాకు తెలియదు ఈ రోజు మెమోల కోసం విద్యార్థులు వచ్చిన మాట వాస్తవమే ఉపాధ్యాయులకు విద్యార్థులకు కొంతసేపు సంభాషణ జరిగిన మాట నిజమే కానీ డబ్బులు అడిగారా లేదా అనేది తెలియదు కానీ విద్యార్థులకు మెమోలిచ్చి పంపించడం జరిగింది అని తెలిపారు.

# రాజీ మార్గమే రాజ మార్గం

**- అశ్వాపురం సిఐ జి.అశోక్ రెడ్డి**




**అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్10:**

రాజీ మార్గమే రాజమార్గమని డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, పిటి కేసులు,దొంగతనం కేసులు వంటి తదితర కేసులు ఉన్నవారు కోర్టుకు వచ్చి తక్కువ జరిమానా తో కట్టుకొని రాజీ పడాలని ప్రజలను కోరారు. ఈ నెల 13 వ తారీఖు వరకు నేషనల్ లోక్ అదాలత్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ,మణుగూరు కోర్టు నందు నిర్వహించబడుతుందని, రాజీపడదగిన కేసులు ఉంటే,హాజరై ఇరువర్గాలు రాజీ పడగలరని, ఈ అవకాశం ఇంకా రెండురోజులు మాత్రమే ఉన్నందున మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని కోరారు.

## మణుగూరులో పర్యటించిన డీఆర్డీవో విద్యాచందన

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్10 :**



మణుగూరు మండలంలో బుధవారం డీఆర్డీవో విద్యాచందన పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. తొలుత తోగ్గూడెంలో ఏర్పాటుచేసిన సర్క్యూలేటరీ ఆక్వా సిస్టం, కొరామీను చేపల పెంపకం కేంద్రాన్ని, కూనవరం గ్రామంలో సాగవుతున్న మునగతోటను, మణుగూరు మున్సిపాలిటీలో ఐకేపీ సంఘాల గోదామును, ఎస్హెచ్జీ మహిళా సభ్యులకు అందిస్తున్న యూనిఫాం చీరెల పంపిణీ వ్యవస్థను, రామానుజవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన పశువుల కట్టడాన్ని పరిశీలించారు. అనంతరం ఐకేపీ, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కార్యక్రమాల అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ పర్యటనలో ఎండీవో తెల్లూరి శ్రీనివాసరావు, ఎంఈవో స్వర్ణజ్యోతి, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఏపీఎం, ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.



## పెద్దిపెల్లిలో సింగరేణి హెల్త్క్యాంప్

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 10 :**




సింగరేణి సేవాసమితి, వైద్యవిభాగం సంయుక్త ఆధ్వర్యంలో మణుగూరు మండలం రామానుజవరం గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దిపెల్లి గ్రామంలో బుధవారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో డాక్టర్ ఇన్నయ్య వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆస్పత్రి సిబ్బంది అనంతలక్ష్మి, రవి, రమ, శ్రావణ్కుమార్, సేవా కోఆర్డినేటర్ మారేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్10 :**

మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతులమీదుగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ రూ.67.7లక్షల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ అద్దంకి నరేష్, మండల, పట్టణ కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు పీరాన్కి నవీన్, శివసైదులు, మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు రహీంపాష, కూచిపూడి బాబు పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మ తెగింపు, పోరాటం నేటి తరానికి ఆదర్శం

## - సీపీఐ ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతి

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:

దొరల పెత్తనానికి ఎదురొడ్డి పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ పోరాటాలు నేటి తరానికి ప్రేరణ అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా అన్నారు. సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక శేషగిరిభవన్లో బుధవారం చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, తెలంగాణ విముక్తికోసం చాకలి ఐలమ్మ అలుపెరగని పోరాటాలు చేసిందని, ఆనాటి భూసామ్య వ్యవస్థ, కట్టుబాట్లు, సామాజిక పరిస్థితులపై స్పందించిన ఆమె పెత్తందారి వ్యవస్థపై పోరాటానికి నాందిపలికి ఎందరికో స్ఫూర్తిగా నిలిచిందన్నారు. అగ్ర కులాలు, పెత్తందారుల పెత్తనానికి



ఎదురునిలిచి పోరాడిన ధీరశాలి ఐలమ్మ అని, నమ్మిన సిద్ధాంతం కోసం తన ఆఖరి శ్వాస వరకు పోరాటం చేసిందని గుర్తు చేశారు. వెనుకబడిన సమాజానికి వెలుగురేఖ, చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ అని కొనియాడారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, ఎస్ కె ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, కె రత్నకుమారి, మాముడాల ధనలక్ష్మి, నేరెళ్ల రమేష్, ఎస్ విజయలక్ష్మి, నాయకులు శాపావత్ రవి, ఎస్ కె ఖయూమ్, కె రామకృష్ణ, బాజాజు రవి, వినయ్, సోమయ్య, జహీర్ పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యలు పరిష్కారంలో పాలకులు విఫలం

## - ప్రతీరైతుకు యూరియా అందించాలి

## - జిల్లా సదస్సులో రైతు సంఘాల నేతలు

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:

రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర పాలకులు ఘోరంగా విఫలం చెందుతున్నారని, ఫలితంగా రైతులు నష్టాల ఊబిలోకి నెట్టివేయబడుతున్నారని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం, ఐక్యూఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుమ్మడి నరసయ్య తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ, ఏఐకెఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాగర్ ఆరోపించారు. సంయుక్త కిసాన్ మోర్చా, జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ల జిల్లా సమితి ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్లో జిల్లా స్థాయి సదస్సు రైతు సంఘం జిల్లా నాయకులు చంద్ర నరేంద్రకుమార్, అమర్లపూడి రాము అధ్యక్షతన బుధవారం జరిగింది. సదస్సులో రైతుసంఘాల నాయకులు మాట్లాడుతూ రైతాంగానికి యూరియా సరఫరాలో కేంద్రం పూర్తిగా విఫలమైందని, దీంతో రైతులు పంటలను నష్టపోయి ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. పత్తి దిగుమతి సుంకం 11శాతం, పత్తికి క్వింటాకు రూ.10,075 చెల్లించాలని, వర్షాలకు దెబ్బతిన్న వ్యవసాయ ఉత్పత్తులను




మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలనీ, జరిగిన నష్టానికి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పంటల భీమా పథకాన్ని అమలుచేయడం ద్వారా రైతులకు ప్రభుత్వం భరోసాగా ఉండాలన్నారు. రైతులను నిర్లక్ష్యం చేస్తే ఉద్యమాలు తప్పవని, రైతులను సమీకరించి పాలనను స్తంభింప చేస్తామని హెచ్చరించారు. సదస్సులో కిసాన్ మోర్చా నాయకులు సలిగంటి శ్రీనివాస్, బుర్రా వెంకన్న, బానోతు ఊక్లా, కోరం వెంకటేశ్వర్లు, కట్ల నాగయ్య, బొప్పన హరిబాబు, నిమ్మల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# అమెరికా డాక్టరేట్ అవార్డు గ్రహీత కాంతయ్యకు సన్మానం

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:

న్యాయవాద వృత్తిలో నిబద్ధతతో పనిచేసి, పేదలకు చేసిన సేవకుయూఎస్ గ్లోబల్ యూనివర్సిటీ గడిదేశి కాంతయ్య డాక్టరేట్ను అందించడం గొప్ప విషయం అని 1969 తొలి, మలి దశ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రావణబోయిన నర్సయ్య అన్నారు. బుధవారం పట్టణంలోని బీ సీ సంఘం కార్యాలయంలో డాక్టరేట్ పొందిన కాంతయ్యను సంఘం సభ్యులు ఘనంగా సన్మానించి మాట్లాడారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో నిజాయితీగా 25 సంవత్సరాల పాటు న్యాయవాద వృత్తిలో నిబద్ధతతో పని చేస్తూ, ఎందరికో పేద మధ్య తరగతి ప్రజలకు న్యాయం అందించే ప్రయత్నంలో ప్రత్యర్థి వారు పెట్టే ప్రలోభాలకు సైతం



లొంగక తాను నమ్మిన సిద్ధాంతా నికి కట్టుబడి న్యాయాన్ని గెలిపిస్తున్న లాయర్ కాంతయ్య గారి సేవలను ఎనలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు కాకెల్లి సైమన్, ఖమ్మం లింగయ్య, శ్రీపాద సత్యనారాయణ , మిట్టపల్లి సాంబయ్య , సత్తార్ బేగ్ , సలీం, కుడిక్యాల సమ్మయ్య, రామాచారి, బీసీ జిల్లా నాయకులు అంకినీడు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోరాట స్ఫూర్తికి ప్రతీక వీరవనిత చాకలి ఐలమ్మ

## - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

*కొత్తగూడెం, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:*

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అమర సాహసంతో పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ మహిళా శక్తికి ప్రతీకగా నిలిచారని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో, ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ - భూమి, భుక్తి కోసం చరిత్ర సృష్టించిన చాకలి ఐలమ్మ గారి పోరాటపటిమ నేటికీ స్ఫూర్తిదాయకం అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన త్యాగం అమూల్యం. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆమె ఆశయాలను స్మరించుకోవాలి అని, ముఖ్యంగా యువత, మహిళలు ఆమె పోరాటస్ఫూర్తిని అనుసరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలి అని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ చూపిన దారి



స్త్రీ సాధికారతకు, సామాజిక సమానత్వానికి మార్గదర్శకత్వం చేస్తుందని కలెక్టర్ తెలిపారు. ఆమె జీవితం నుంచి తీసుకునే స్ఫూర్తి నేటి తరాలకి మానవ విలువలు, సామాజిక న్యాయం, ధైర్యసాహసాల పాఠం నేర్పుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, బీసీ సంఘ నాయకులు అజిత్ కుమార్, ముదిగొండ రాంబాబు, సర్వేష్, జంగంపల్లి రాజు, దురిశెట్టి కుమార్, విజయలక్ష్మీ, కొడుమూరి సత్యనారాయణ, కాపర్తి వెంకటాచారి మరియు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# ఇజ్రాయెల్ మంత్రి భారత పర్యటనకు నిరసన

## - సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మధు

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:




గాజాలో మారణ హోమం సృష్టిస్తున్న ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి బెజలెల్ స్మోట్రిచ్ భారతదేశాన్ని సందర్శిస్తున్నారని, శాంతి దూత అని చెప్పుకునే భారత దేశానికి ప్రధాని మోదీ అతనిని ఆహ్వానించడం అత్యంత విచారకరమని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు విమర్శించారు. బుధవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ లో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా అండతో పాలస్తీనా, గాజాలో ఇజ్రాయెల్ చేస్తున్న మారణహోమాన్ని భారత ప్రభుత్వం వ్యతిరేకించాలని ఆయన డిమాండ్ చేశారు. శరణార్ధులుగా పాలస్తీనాకు వచ్చిన యూదులు అమెరికా,సామ్రాజ్యవాదుల అండదండలతో దురాక్రమణకు పూనుకున్నున్నారని గత రెండు సంవత్సరాలుగా గాజా, వెస్ట్ బ్యాంక్ లోని పాలస్తీనియన్లపై దాడులను తీవ్రతరం చేస్తున్నారని ఆరోపించారు. యుద్ధనీతికి భిన్నంగా హాస్పిటల్స్, విద్యా సంస్థలు, సహాయక కేంద్రాల పై దాడులు సాగిస్తున్నారని, జర్నలిస్టులను చంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుపాకుల నాగేశ్వరావు, ఎస్ కె ఉమర్, న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కల్లీ వెంకటేశ్వర్లు , భూక్య హర్ష, ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి జె సీతారామయ్య, జిల్లా నాయకురాలు వెంకటమ్మ, నాగరాజు, ఏఐకేఎంఎస్ బత్తిని సత్యం, మెస్ గోపాల్, గోపాల్, పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# బాబుక్యాంప్ పాఠశాలలో టిఎల్ఎం మేళ...

చుంచుపల్లి, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:

చుంచుపల్లి మండల టిఎల్ఎం కార్యక్రమం జెడ్పీహెచ్ఎస్ బాబు క్యాంప్ పాఠశాల నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి బి.బాలాజీ, కాంప్లెక్స్ హెచ్ఎం నీరజ హాజరయ్యారు. మండల ఉపాధ్యాయులు తయారుచేసిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్ పరిశీలించారు. నాలుగు సబ్జెక్టుల నిర్వహించిన టి.ఎల్.ఎమ్ పోటీలలో ఎంపియుపిఎస్ పెనుబల్లి పాఠశాల కు తెలుగు, ఇంగ్లీష్ బోధిస్తున్న ఎం విజయ ఎం రాజయ్య లకు మొదటి బహుమతి లభించింది. ఎంపీపీఎస్ రామ్ నగర్ ఉపాధ్యాయురాలు వెంకట రమణకు గణితంలో అలాగే ఎంపీపీ ఎస్ వెంకటేశ్వ కాలనీ ఉపాధ్యాయురాలు మీనా కుమారికి సామాన్య శాస్త్రంలో మొదటి బహుమతి లభించింది. ఈ నలుగురు ఉపాధ్యాయులను మండల విద్యాశాఖాధికారి బాలాజీ అభినందనలు తెలుపుతూ... జిల్లా టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్ పోటీలకు పంపనున్నట్లుగా తెలిపారు.



# మెహరాజ్ పాషాకు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు

**- అభినందించిన రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:**

పాత పాల్వంచకు చెందిన ఉపాధ్యాయుడు మెహరాజ్ పాషాకు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు లభించింది. ఈ నెల 5 వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులు ప్రకటించింది. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ సెక్రటరీ డాక్టర్ యోగితారాణా, మహాత్మా జ్యోతి పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖా సెక్రటరీ బి సైదులు, జాయింట్ సెక్రటరీ బి తిరుపతి ల చేతుల మీదగా ఈ అవార్డు అందుకున్నారు. పాషా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చుంచుపల్లి మహాత్మా జ్యోతి పూలే వెనుకబడిన తరగతుల పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నాడు. రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు పొందిన మెహరాజ్ పాషాను అభినందనందించిన కొత్వాలఅవార్డు పొందిన పాషాను రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అభినందించారు.



బుధవారం పాత పాల్వంచలో కొత్వాల స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో పాషాకు స్వీట్లు తినిపించి, శాలువాతో సత్కరించి, అభినందించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పాషా పేద కుటుంబం నుండి, బాగా చదువుకొని, కష్టపడి రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎదిగాడని అన్నారు. ఆయన ఎదుగుదల స్వంత ఊరు పాత పాల్వంచకు గుర్తింపు తెచ్చిందని, ఆయన అభినందనీయుడు అని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కాపర్తి వెంకటాచారి, సందు ప్రభాకర్, బోసెట్టి సాంబయ్య, చిన్న పండు, రెడ్డిమల్ల మణికంఠ, ఫరీద్, బొందిలా బాలాజీ, సాగర్, లక్ష్మణ్, పాటిపర్తి వెంకన్న, తొడోజు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# స్వాస్థ్ నారీ - శ్వసక్త్ పరివార్ అభియాన్ విజయవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ జతేష్ వి. పాటిల్**

**- ఈ నెల 17వ తేదీ నుండి జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక వైద్య శిబిరాలు**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:**






మహిళల ఆరోగ్యం సక్రమంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యవంతంగా, బలంగా నిలుస్తుందనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం స్వాస్థ్ నారీ - శ్వశక్త్ పరివార్ అభియాన్ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది అని ఈ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోస్వాస్థ్ నారీ - శ్వసక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో బుధవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం లో భాగంగా ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. వైద్య శిబిరాలు నిర్వహించుటకు గాను విస్తృత ఏర్పాటు చేయవలసిందిగా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మహిళల ఆరోగ్య రక్షణలో ఈ కార్యక్రమం ఒక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. జిల్లాలోని పల్లె దవాఖానాలు (ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు), ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆసుపత్రులు, బోధనాసుపత్రుల పరిధిలోని ప్రతి మహిళకు ఈ వైద్య శిబిరాల ద్వారా సమగ్ర ఆరోగ్య సేవలు అందించాలని ఆయన సూచించారు. మారిన జీవనశైలి, పర్యావరణ పరిస్థితులు కారణంగా మహిళలు అధికంగా బీపీ, షుగర్, హృద్రోగాలు, క్యాన్సర్, పిసిఒడి, రుతుక్రమణ సమస్యలు వంటి వ్యాధులకు గురవుతున్నారని, ఈ హెల్త్ క్యాంపుల ద్వారా రోగనిర్ధారణ జరిగితే వెంటనే తగిన చికిత్స, అవసరమైన మందులు అందించబడతాయని తెలిపారు. అదేవిధంగా ఆరోగ్య మహిళ, ఎన్సీడీ సెంటర్లు, క్యాన్సర్ డే కేర్ సెంటర్లు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతున్నాయని వివరించారు. ప్రతి ఆయుష్ ఆరోగ్య మందిరంలో ఔషధ మొక్కలను వాటి పేర్లతో ప్రదర్శించి, మహిళలకు ఔషధ మొక్కలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. యుక్త వయసు గల మహిళలకు అవగాహన కార్యక్రమాల లో భాగంగా, పిసిఒడి, నెలసరి సమస్యలు మరియు మహిళా ఆరోగ్యంపై చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అలాగే, అక్టోబర్ 1న జిల్లా వ్యాప్తంగా మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించేందుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయాలని ఆయన ప్రత్యేకంగా సూచించారు. ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్సకు ఇబ్బందులు ఎదుర్కొనే పేద మహిళలు ఈ శిబిరాలను వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఈ ప్రత్యేక హెల్త్ క్యాంపులు సమన్వయంతో నిర్వహించబడాలని ఆయన వైద్యాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో వైద్య సిబ్బంది, మహిళా సంఘాలు, అంగన్వాడీ టీచర్లు, కార్యకర్తలు, ఏఎన్ఎంలు, చురుకుగా భాగస్వాములు కావాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి మహిళకు ఈ ప్రత్యేక వైద్య శిబిరాల ద్వారా సమగ్ర ఆరోగ్య సేవలు అందించడమే కాకుండా, పోషకాహార ప్రాధాన్యం, జీవనశైలి సంబంధిత వ్యాధుల నివారణ, ఆరోగ్యకరమైన జీవన విధానంపై చైతన్యం కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. మహిళల ఆరోగ్య పరిరక్షణ, శక్తివంతమైన కుటుంబ నిర్మాణం, సమాజ అభివృద్ధి లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రతి స్థాయిలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకాంక్షించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్య చందన, జిల్లా వైద్యశాఖ అధికారి జయలక్ష్మి, డిసిహెచ్ఓ రవిబాబు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లెనినా, మున్సిపల్ కమిషనర్లు సుజాత, శ్రీకాంత్, వైద్యులు, వైద్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోవాలి

**- జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్**

**కొత్తగూడెం లీగల్, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:**

ఈ నెల 13న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగ జరిగే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్ బుధవారం లైబ్రరీ మీటింగ్ హాల్ లో న్యాయవాదులతో జరిగిన సమావేశంలో తెలిపారు. న్యాయవాదులు తమ వివాదాలను సామరస్యంగ మరియు త్వరగ పరిష్కరించుకోవడానికి జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాజీ కాదగిన సివిల్, క్రిమినల్, వివాహ బంధానికి సంబంధించిన కేసులు , ఎన్. ఐ యాక్ట్ మరియు మీడియేషన్ కేసులను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, గోపికృష్ణ, అడపాల పార్వతి, చిన్ని కృష్ణ, పురుషోత్తం




రావు నిరంజన్ రావు, సీనియర్ జూనియర్,న్యాయవాదులు పాల్గొన్నారు.






# పేదల కోసమే ఉచిత మెగావైద్య శిబిరం

**- డాక్టర్ సంఘమిత్ర**

**అశ్వాపల్లి 10 సెప్టెంబర్ ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో ఈ నెల 12వ తారీఖున శుక్రవారం ఐటీడీఏ పీఓ రాహుల్ జిల్లా వైద్యాధికారి ఆధ్వర్యంలో జిల్లా ప్రముఖ డాక్టర్ల చే ఎంపీడీఓ కార్యాలయం ప్రాంగణంలో పేద ప్రజలకు మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నామని డాక్టర్ సంఘమిత్ర అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ప్రముఖ వైద్యాధికారులు చెవి ముక్కు కంటి చర్మ వ్యాధులు చిన్నపిల్లలకు అన్ని రోగాలకు పరీక్షించే డాక్టర్లు ఈ మెగా ఉచిత వైద్య శిబిరంలో పాల్గొంటారని రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరుగుతుందని ఈ మండలంలో ఆదివాసి గిరిజన ప్రజలు ప్రతి ఒక్కరు ఈ మెగా ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారన్నారు.

# మర్కోడు రైతు వేదికలో రైతులకు యూరియా కట్టలు పంపిణీ

**- ఎడిఏ తాతారావు**

**అశ్వాపల్లి 10 సెప్టెంబర్ ప్రభావార్త:**



రైతులకు యూరియా కట్టల పంపిణీ భాగంలో మండల కేంద్రంలో చెలగట్ల గ్రామంలో రైతులకు ఇబ్బంది పడుతుండటంతో మణుగూరు వ్యవసాయ సహాయ సంచాలకులు బీ తాతారావు ఆధ్వర్యంలో మర్కోడు రైతు వేదికలో 110 మంది రైతులకు 110 యూరియా కట్టలు పంపిణీ చేయడం జరిగిందని ఏఓ అనిల్ కుమార్ అన్నారు . రైతుల సమక్షంలో వారు మాట్లాడుతూ రైతులకు యూరియా కట్టలు పంపిణీ భాగంలో కొంత జాప్యం జరిగిన ప్రభుత్వం రైతులకు ఇబ్బంది పడకూడదని ప్రజలకు సకాలంలో యూరియా కట్టలు అందించాలని ఉద్దేశంతో ఎరువుల సరఫరాను పర్యవేక్షిస్తూ అవసరమైన చోట్ల తక్షణ చర్యలు చేపడుతుందని యూరియా కొరత లేకుండా ప్రజలకు అందించే విధంగా ఎక్కువ కట్టలు దిగుమతు అయ్యేలా చేస్తానని వారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ జి రామయ్య పిఏసిఎస్ సిబ్బంది ఏఈఓలు విజయ్ వంశీ పాల్గొన్నారు.

# గాంధీనగర్ ఐదవ వార్డు మహా అన్నదానం

**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:**



గాంధీనగర్ ఐదవ వార్డులో విఘ్నేశ్వర మండపంలో తొమ్మిది రోజులు అత్యంత వైభవంగా పూజలందుకున్న విఘ్నేశ్వర మండపంలో అత్యంత వైభవంగా అన్నదాన సుమారు 400 మందికి అన్న సందర్భంగా జరిపించబడినది ఈ కార్యక్రమంలో కేసు పాక వెంకటేశ్వర్లు సూరత్ కొత్తపల్లి విజయ్ కోయిల శివ పద్మ దుర్గ లక్ష్మి పెయింటర్ వెంకటేశ్వరరావు గంగుపూర్ నాగేశ్వరరావు సాయి సాహితి తదితరులు పాల్గొన్నారు

# మృతి చెందిన కార్మికులకు రూ.25 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి

**చర్ల ప్రభాతవార్త :**

చర్ల మండల కేంద్రంలోని బిఎస్పి పార్టీ కార్యాలయంలో చర్ల మండల ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ గుర్రాల దుర్గాభవాని మాట్లాడుతూ... ఉంజుపల్లి సంపులో పడి ప్రమాదవశాత్తు మృతి చెందిన కాకా రాంబాబు, తులసిరామ్, ఇస్సాకు అనూ గిరిజన కూలీలకు ప్రభుత్వం రూ.25 లక్షల నష్టపరిహారం తక్షణమే చెల్లించాలని వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కచ్చితంగా ఇవ్వాలని,జీవనోపాధితో పాటు మానసిక ధైర్యం కోసం పిల్లల భవిష్యత్తు కోసం వారి చదువుల కోసం మరింతగా ప్రభుత్వం ఈ బాధితులకు సహకరించాలని 10 ఎకరాల పట్టా భూమి ఇచ్చి డబల్ బెడ్ రూమ్ ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేయాలని డిమాండ్ చేశారు. ప్రాణాపాయం ఉందని తెలిసినా కూడా సంపులోకి దిగమని చెప్పడం సరైనది కాదని వాటికి సంబంధించిన విచారణ పోలీసు వారితో క్షేత్రస్థాయిలో జరిపించాలని కోరారు. బాధిత కుటుంబాలను మభ్యపెట్టి తూతు మంత్రపు సహకారం అందించి చేతులు దులుపుకునేటువంటి ప్రయత్నం చేసి గిరిజనులకు అన్యాయం చేయాలని చూస్తే బహుజన్ సమాజ్ పార్టీ ఊరుకోదని చట్టం పరిధిలో ఎంత దూరమైనా ఈ విషయమై వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చర్ల మండల బీఎస్పీ అధ్యక్షులు కొండా కౌశిక్, ఉపాధ్యక్షులు చెన్నం మోహన్, కోశాధికారి బాషా, కార్యదర్శి గుర్రాల విజయ్, సోషల్ మీడియా ఇంచార్జ్ చెన్నం పవన్ చంద్రమ్మ, నక్కా సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.




# సొంతింటి కల సాకారం కోసం కదం తొక్కాలి

## - సిఐటియూ జిల్లా అధ్యక్షుడు కే బ్రహ్మాచారి పిలుపు

**కొత్తగూడెం, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:**



సింగరేణి కార్మికుల చిరకాలపు కోరిక సొంతింటి కల సాధనకై ప్రతి కార్మికుడు కదం తొక్కాలని, కార్మికులు 11, 12 తేదీల్లో జరిగే బ్యాలెట్ ఓటింగ్ లో పాల్గొనాలని సీఐ 2 జిల్లా అధ్యక్షుడు కే బ్రహ్మాచారి కార్మికులకు పిలుపునిచ్చారు. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు రిటైర్డ్ మెంట్ అనంతరం స్థిర నివాసం ఏర్పాటు చేసుకోలేని స్థితికి నెట్టబడ్డారని , చాలీచాలని పెన్షన్ పై ఆధారపడి దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి వ్యాప్తంగా సిఐటియు సొంతింటి పథకం అమలు కోసం ఆందోళనలో భాగంగా కార్మికుల అభిప్రాయ సేకరణ కొరకు బ్యాలెట్ ఓటింగ్ నిర్వహిస్తుందని దానిలో పాల్గొని కార్మికుల అభిప్రాయం శాశ్వతమైన సొంత ఇల్లు కావాలా ? లేక రిటైర్డ్ అనంతం ఖాళీ కంపెనీ క్వార్టర్ కావాలా? ఏది కావాలో బ్యాలెట్ స్లిప్ పై సంతకం చేసి, లేక మ్యాన్ వే నెంబర్ కానీ లేదా ఈసీ నెంబర్ వేసి , తాను కోరుకున్న దాని ప్రక్కన బాక్స్ లో టిక్ చేసి ఓటు వేయాలనీ అన్నారు. ఈరోజు బుధవారం కొత్తగూడెం ఏరియా లో ఓసిలో నిర్వహించిన పిట్ మీటింగ్ లో సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్రహ్మాచారి మాట్లాడుతూ సింగరేణి లో సిఐటియు నిర్వహిస్తున్న సొంతింటి పోరాటంలో కార్మికులు భాగస్వాములై ఓటు తో తమ అభిప్రాయాన్ని తెలిపాలని విజ్ఞప్తి చేశారు. మెజార్టీ కార్మికులు సొంత ఇల్లు కావాలంటే ఆ దిశగా సింగరేణి యాజమాన్యం కార్మికులు కోరుకున్నట్టుగ సొంతింటి పథకం అమలు చేయుటకు శ్రీకారం చుట్టాలని అన్నారు. యాజమాన్యం ఎన్ని ఆటంకాలు కల్గించిన సిఐటియు కార్మికుల పక్షాన పోరాటం చేస్తోందని తెలిపారు. యూనియన్లకు అతీతంగా నిర్వహించబోయే బ్యాలెట్ ఓటింగ్ లో అన్ని యూనియన్ల కార్యకర్తలు అభిమానులు ఓటింగ్లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ నాయకులు ఎలగొండ శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

# అక్రమ మట్టి తవ్వకాలపై కొరడా జులిపించిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ మైథిలి

**బోనకల్, ప్రభాతవార్త:**




మండల కేంద్రంలో అక్రమ మట్టి తవ్వకాలపై రెవిన్యూ అధికారులు కొరడా జులిపించారు. బుధవారం స్థానిక మండల కేంద్రంలో అక్రమ మట్టి తవ్వకాలను సాగిస్తున్న టాక్టర్లును రెవిన్యూ ఇన్స్పెక్టర్ మైథిలి కార్యాలయం సిబ్బందితో కలిసి తాసిల్దార్ కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మద్దెల రమాదేవి మాట్లాడుతూ.. చెరువుల నుంచి బావుల నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా మట్టి తవ్వకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఉచిత శిక్షణ తరగతుల రాత పరీక్ష నిర్వహణపై సమీక్ష

## - కొత్తగూడెం ఏరియా జీఎం శాలేంరాజు

**రుద్రంపూర్, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:**





కొత్తగూడెం ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఈ వార్షిక సంవత్సరం 2025-26 నందు ప్రారంబించుకోబోయే ఉచిత వృత్తి శిక్షణ తరగతులను, గత వార్షిక సంవత్సరంలో నేర్చుకున్న అభ్యర్థులతో ఉచిత వృత్తి శిక్షణ తరగతుల రాత పరీక్ష నిర్వహణపై ఏరియా జీఎంసమీక్ష సమావేశము నిర్వహించారు. బుధవారం కొత్తగూడెం 3 ఇంక్లైన్ క్లబ్ లో కొత్తగూడెం ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఈ వార్షిక సంవత్సరం 2025-26 నందు నూతనంగా ప్రారంబించుకోబోయే ఉచిత వృత్తి శిక్షణ తరగతులను గూర్చి, గత వార్షిక సంవత్సరంలో నేర్చుకున్న ఉచిత వృత్తి శిక్షణ తరగతులకు ఈనెల 18న రాత పరీక్ష నిర్వహణపై సమీక్ష సమావేశమును సేవ సెక్రెటరీ, సేవా సభ్యులతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా సేవ అధ్యక్షురాలు జి. మధుర వాణి, విశిష్ట అతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు పాల్గొనడం జరిగింది. జిఎం మాట్లాడుతూ.. సింగరేణి సేవా సమితి ద్వారా ఈ ఉచిత వృత్తి శిక్షణ తరగతులకు హాజరై నిరుద్యోగ మహిళలు మరియు గృహిణులు వారి కుటుంబాలకు ఆర్థిక లబ్ధిని చేకూర్చాలన్నారు మరియు వారు ఈ శిక్షణ తరగతులకు శ్రద్ధగా హాజరై నేర్చుకోవాలని మరియు ఇతరులకు నేర్పించాలన్నారు. నూతన వృత్తి శిక్షణ తరగతులను ప్రారంభించాలని సంబందిత సింగరేణి సేవా సమితి ఆఫీసర్ కు ఈ సందర్భంగా తెలియజేశారు. సేవా అధ్యక్షురాలు మాట్లాడుతూ... సింగరేణి సంస్థ అందిస్తున్న సేవలను కొనియాడారు. అలాగే సేవా అధ్యక్షురాలు సేవా సభ్యుల తో నిర్వహించిన ఈ సమావేశంలో ఈ క్రింద తెలిపిన ఉచిత వృత్తి శిక్షణలను ఏర్పాటు చేయడకు నిర్ణయం తీసుకోవడం జరిగింది. టైలరింగ్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటిషన్, స్పోకెన్ ఇంగ్లీషు, జూట్ బ్యాగుల తయారీని పరిశీలించారు. ఈ కార్యక్రమములో డిజిఎం( పర్సనల్) జీ.వి మోహన్ రావు, పద్మజా కోటిరెడ్డి, లేడీస్ క్లబ్ సెక్రటరీ సునిత మురళి, సేవా సెక్రెటరీ వై.అనిత మరియు సేవా సభ్యులు పాల్గొనడం జరిగింది.

# మేడేపల్లి గ్రామ సెక్రటరీ రమ్య ట్రాన్స్ఫర్

**ప్రభాతవార్త ముదిగొండ:**

ముదిగొండ మండలంలోని మేడేపల్లి గ్రామ పంచాయతీ సెక్రటరీ రమ్యను మల్లారం గ్రామానికి బదిలీ చేశారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా ఈ చర్య తీసుకున్నట్లు సమాచారం. ఈ మేరకు లోకల్ బాడీ అదనపు కలెక్టర్ శ్రీజ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం మల్లారం గ్రామంలో విధులు నిర్వహిస్తున్న సెక్రటరీ కోటేశ్వరరావు మేడేపల్లికి రానున్నారు. పారిశుద్ధంపై నిర్లక్ష్యం వహించినందుకు రమ్యను ట్రాన్స్ఫర్ చేయడంతో పాటు మేడేపల్లి గ్రామ స్పెషల్ ఆఫీసర్, మండల ఎంపీడీవో శ్రీధర్ స్వామికి కూడా షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు.

# మహిళలకు రక్షణ కల్పించాలి

## - ఐద్వా మండల కార్యదర్శి మిట్టపల్లి నాగమణి

**పెనుబల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**

మహిళలకు రక్షణ కల్పించాలని ఐద్వా మండల కార్యదర్శి మిట్టపల్లి నాగమణి అన్నారు. బుధవారం స్థానిక చలమాల సూర్యనారాయణ భవనంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం పెనుబల్లి మండల కమిటీ సమావేశం మాదాసు నాగేశ్వరి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఐద్వా మండల కార్యదర్శి మిట్టపల్లి నాగమణి మాట్లాడుతూ మహిళలకు రక్షణ చట్టాలు చేయాలని, హక్కుల రక్షణ కోసం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ద్వారా అనేక పోరాటాలు చేయడానికి సన్నద్ధం అవుతున్నామని, చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ ఉన్నప్పటికీ, వాటి అమల్లో పాలకులు అనుసరిస్తున్న విధానాలు ఇబ్బందికరంగా ఉన్నాయని, మహిళలపై జరుగుతున్న కృత్యాలను ఎండగట్టాలని, పెనుబల్లి మండలంలో విస్తారంగా గ్రామ కమిటీలు వేస్తామని, జనవరి సంక్రాంతికి మహిళల్లో పోటీ తత్వాన్ని లేపడం కోసం ముగ్గుల పోటీలు ఏర్పాటు చేస్తామని, మండల కమిటీలో వేద సమస్యల పైన చర్చించామని ఆమె అన్నారు. ఈ సమావేశంలో మహిళా సంఘం నాయకులు ఎం. లక్ష్మి, విజయ కుమారి, వసుంధర, జి.లక్ష్మి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# క్రీడానైపుణ్యాలను పెంచుకోవాలి

## - మణుగూరు జడ్పీ కోఎడ్యుకేషన్ హైస్కూల్‌లో జోనల్‌స్థాయి క్రీడాపోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్10 :**





విద్యార్థులు క్రీడానైపుణ్యాలను పెంచుకోవాలని, క్రీడల వలన ఆరోగ్యం, మానసిక దృఢత్వం పెంపొందుతుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు జడ్పీ కోఎడ్యుకేషన్ హైస్కూల్‌లో జోనల్‌స్థాయి పాఠశాలల క్రీడాపోటీలను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు క్రీడల ద్వారా మంచి క్రమశిక్షణ, ఏకాగ్రత, సామాజిక నైపుణ్యాల ప్రయోజనాలతో పాటు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు స్వర్ణజ్యోతి, వీరస్వామి, హెచ్ఎం నాగశ్రీ, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, పట్టణ అధ్యక్షులు శివసైదులు, మహిళా అధ్యక్షురాలు సౌజన్య, రహీంపాష, కూచిపూడి బాబు తదితరులు పాల్గొన్నారు.



# భద్రాద్రి రాములోరి ఆదాయం రూ.1,52,59,499లు





భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో హుండీల ద్వారా సమకూరిన ఆదాయాన్ని బుధవారం దేవస్థానం కార్యనిర్వాహణాధికారి దామోదర్రావు ఆధ్వర్యంలో దేవస్థానం ఆవరణంలోని చిత్రకూటం మండపంలో లెక్కించారు. ఈ సందర్భంగా దామోదర్ రావు మాట్లాడుతూ... శ్రీ శ్రీ స్వామివారి హుండీ ఆదాయం రూ. 1,52,59,499లు రాగా మిశ్రమ బంగారం 0.089 గ్రాములు, మిశ్రమ వెండి 1.20గ్రాములు సమకూరాయని వెల్లడించారు. అదేవిధంగా విదేశీ కరెన్సీ అయిన యూఎస్ డాలర్స్:624,సౌతాఫ్రికా ర్యాండ్స్:450,ఆస్ట్రేలియా డాలర్స్:10,యూ. ఏ. ఈ దిరామ్స్:10, కెనడా డాలర్స్:230,యూరోప్:30 యూరోస్,కిర్గిజ్స్తాన్:130 సోమ్స్,ఓమన్ బైజ:100,సింగపూర్ డాలర్స్:10,మలేషియా రిగ్గిట్స్:11,సౌదీ అరిబియా రియిల్:01,కువైట్ దినర్:01, నేపాల్ రూపి:05లు వచ్చాయని వివరించారు. చివరిసారిగా హుండీ ఆదాయాన్ని జూన్ 26వ తేదీన లెక్కించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఉద్యోగులు,ఎస్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రధాన రహదారులకు తక్షణమే మరమ్మత్తులు చెయ్యాలి

## - బిఆర్ఎస్, సిపిఐ ఎంఎల్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

చర్ల ప్రభాతవార్త :

ములుగు జిల్లా వాజేడు నుండి భద్రాచలం వరకు ప్రధాన రహదారులను తక్షణమే మరమ్మత్తులు చేయాలని, అదేవిధంగా కష్టాల్లో ఉన్న రైతులకు సరిపడ యూరియా అందించాలని బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకుడు ముసలి సతీష్ చర్ల గాంధీ బొమ్మ సెంటర్ నుండి గుంపేనగూడెం వరకు ప్రధాన రహదారిలో బైకు ర్యాలీ నిర్వహించి అనంతరం అంబేద్కర్ సెంటర్లో రాస్తారోకో నిర్వహించి తదనంతరం తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. బుధవారం బి ఆర్ఎస్ పార్టీ చర్ల మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ పాల్గొని మాట్లాడుతూ.... గత రెండు సంవత్సరాలుగా వెంకటాపురం నుండి భద్రాచలం వరకు దాదాపు 50 కి పైగా ఇసుక ర్యాంపులు నడుస్తున్న కారణంగా వేల ఓవర్ లోడ్ లారీలు వెంకటాపురం నుండి భద్రాచలం వరకు తిరుగుతున్న కారణంగా వెంకటాపురం మండలం యాకన్న గూడెం బ్రిడ్జి కుంగిపోయి గత మూడు నెలలుగా రాకపోకలు బంద్ అయి వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం చూస్తుంటే ప్రజల బాధలు ప్రభుత్వానికి పట్టనట్టే వుంది అని అర్థం



అవుతుంది అదేవిధంగా తక్షణమే నష్టపోతున్న రైతులకు 50 వేల టన్నుల మెట్రిక్ యూరియాని అందించాలని అట్లాగే దెబ్బతిన్న రోడ్లను మొత్తం బాగు చేయాలని కుంగిపోయిన వంతెనల దగ్గర హై లెవెల్ వంతెనలు నిర్మించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎస్డి అజీజ్, ఎస్ కె సాదిక్,డివిజన్ యూత్ నాయకుడు అనిల్, పోలూరి సుజాత, బుద్ధ రాజు, తెల్లం లక్ష్మినారాయణ, సూర్యనారాయణ రాజు,బుల్లేబ్బాయి,యూత్ అధ్యక్షుడు సతీష్,బీసీ సెల్ అధ్యక్షుడు వెంకటేశ్వర్రావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాము,కుక్కడపు సాయి,సంతపూరి సతీష్, చందు,మామిడి రాజు, మైపా ఎడ్లరామదాసు, కొమరయ్య,అలవాల కృష్ణ సుధాకర్,కొంగూరి సోమరాజు,సాంబ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా చిట్యాల ఐలమ్మ వర్ధంతి వేడుకలు

బూర్గంపహాడ్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాళ్ళగొమ్మూరు రైతు వేదికలో సారపాక ప్రధాన కూడలిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో చీమలపాటి కోటేశ్వరరావు బీసీ సంఘం రజకసంఘం నాయకులు గడ్డం రవి ,గంటసాల శ్రీను, మహిళా రజక నాయకురాలు వడ్లనపు తిరుపతమ్మ ,వడ్లనపు నాగులు, రామకృష్ణ ఆంజనేయులు, తురుబాక నరసింహారావు , పసుపు లేటి వెంకటేశ్వర్లు, కందుకూరు నరేష్ , ముఖ్య నాయకులు బెల్లంకొండ వాసుదేరావు, కాంగ్రెస్ నాయకులు పూలపల్లి సుధాకరరెడ్డి, గుమ్మడి కృష్ణవేణి, బిసి నాయకులు బెజ్జంకి కనకాచారి , కేశగాని శ్రీనివాస్ గౌడ్,బీసీ సంఘం మండల అధ్యక్షులు దాసరి సాంబా కిషోర్ సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## - నాగినేని ప్రోలులో..

వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో బుధవారం ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి గ్రామంలోని రజక సంఘం నాయకులు పాల్గొని ఐలమ్మలకి



నివాళులర్పించారు. ఐలమ్మ సెంటర్ నందు ఏర్పాటుచేసిన ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సాయంత్రం మహా అన్న సంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ రజక సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చెంచలపు శ్రీనివాసరావు , ముదిగొండ వెంకటేశ్వర్లు, ముదిగొండ వీరన్న,కొండపల్లి రాంబాబు, శ్రీను ,చంచలపు రాములు, చంచలపు సీతయ్య, సత్తెనపల్లి రమణయ్య, నకిరకంటి సుబ్బయ్య , చంచలపు శ్రీకాంత్, చెంచలపు సత్యనారాయణ, చంచలపు రాజయ్య చంచలపు సుబ్బయ్య, లక్ష్మయ్య, నిమ్మల ప్రవీణ్, రజక సంఘం మహిళ నాయకులు,తదితరులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కిడ్నీ వ్యాధిగ్రస్థుడికి చేయూత

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

దుమ్ముగూడెం మండలం గౌరవరం గ్రామంలో కిడ్నీ సంబంధిత వ్యాధి బాధపడుతున్న నిరుపేద వ్యక్తి కణితి మల్లయ్యకు బ్యూటిఫుల్ లైఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం చేయూతను అందించారు. ఆ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు శామల రవివర్మ, ఉపాధ్యక్షుడు కణితి రాజు నిరుపేద కుటుంబాల వద్దకు వెళ్లి రూ.2వేల నగదు, పండ్లను అందించారు. దాతలు ఆ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.






# నేటి మహిళా లోకానికి స్ఫూర్తి వీరనారి ఐలమ్మ

భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :



భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరనారి చిట్యాల ఐలమ్మ పోరాట పటిమ నేటి మహిళా లోకానికి స్ఫూర్తిదాయకమని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు డి.సీతాలక్ష్మి అన్నారు. చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి ఐద్వా సీనియర్ నాయకులు ఎన్.లీలావతి,సక్కుబాయి లు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో డి.సీతాలక్ష్మి మాట్లాడుతూ నాడు దొరల దోపిడీకి వ్యతిరేకంగా సాగిన రైతాంగ పోరాటంలో చిట్యాల ఐలమ్మ వీరోచితంగా పోరాడిందని అన్నారు. నాడు కమ్యూనిస్టుల నాయకత్వాన జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచారని అన్నారు. చిట్యాల ఐలమ్మ పండించిన పంటను దొరలు దోచుకుంటుంటే కమ్యూనిస్టుల నాయకత్వాన చిట్యాల ఐలమ్మ దొరలకు వ్యతిరేకంగా పోరాడి తన పంటను కాపాడుకున్నదని గుర్తు చేశారు.నేటి మహిళాలోకానికి స్ఫూర్తి వీరనారి ఐలమ్మని ఆమె స్ఫూర్తితో మహిళా సమస్యలపై హక్కులపై చట్టాల సాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు జీవనజ్యోతి, పూర్ణిమ దేవి, ఏజే గౌతమి, ఐద్వా పట్టణ ఆఫీస్ బేరర్స్ జి. రాధా, సక్కుబాయి, గడ్డం నాగలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు గణపతమ్మ, డి.నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ్ ఏటూరి, చాకలి ఐలమ్మలకు నివాళులు

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



దుమ్ముగూడెం మండలం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో సీతారామ్ ఏటూరి, చాకలి ఐలమ్మ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దుమ్ముగూడెం గ్రామంలో సీతారాం ఏటూరి, చాకలి ఐలమ్మ వర్ధంతి సభ బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ.. సీతారాం ఏటూరి, చాకలి ఐలమ్మల స్ఫూర్తితో భవిష్యత్ పోరాటాలను మరింత ఉధృతం చేయాలని, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, యలమంచి శ్రీనుబాబు, కోర్స చీలకమ్మ, బొల్లి సత్యనారాయణ, కొమరం చంటి, భైరెడ్డి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ మేళా

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం ప్రభుత్వ కళాశాలలో 2024-25 సంవత్సరాలలో ఇంటర్మీడియట్ ఉతీర్ణులైన విద్యార్థులకు ఈ నెల 17వ తేదీన కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉద్యోగ మేళా జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్.కృష్ణవేణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్‌సీఎల్ టెక్.బి ఆధ్వర్యంలో ఈ మేళా జరుగుతుందని, 75% మార్కులతో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు, జాబ్ మేళాలలో పాల్గొనాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# సమస్యల పరిష్కారంలో అధికారులు జవాబు దారిగా పనిచేయాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- మండల స్థాయిలో ఐ.ఎఫ్.సి. ద్వారా దరఖాస్తులు స్వీకరణ
- ప్రతి దరఖాస్తుకు తీసుకున్న చర్యలపై 30 రోజులలో రిపోర్ట్ అందించాలి
- ప్రతి నెల మండల స్థాయిలో పైలెట్ ప్రజావాణి దరఖాస్తులపై పబ్లిక్ హియరింగ్

**ఖమ్మం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :**

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు జవాబుదారితనంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.స్థానిక టి.టి.డి.సి. మీటింగ్ హాల్ లో మధిర నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో చేపట్టనున్న పైలెట్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహణపై బుధవారం అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..ఆదిలాబాద్ జిల్లాలో ఇటీవల నిర్వహించిన పైలెట్ ప్రజావాణి కార్యక్రమం





తరహాలో మధిర నియోజకవర్గం పరిధిలోని 5 మండలాలలో పైలెట్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహణకు కార్యాచరణ చేపట్టడం జరిగిందని అన్నారు.పైలెట్ ప్రజావాణి కార్యక్రమం అమలులో అధికారులు జవాబుదారీతనంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సానుకూలంగా ఉన్న ప్రతి దరఖాస్తును పరిష్కరించాలని, మనం చేయలేని దరఖాస్తులకు తప్పనిసరిగా కారణాలు తెలియజేస్తూ లేఖ రాయాలని కలెక్టర్ సూచించారు.మండల స్థాయిలోనే ప్రజలకు సమస్యలు పరిష్కారం కావాలని కలెక్టర్ తెలిపారు. మండలంలో ఐ.ఫ్.సి. (ఇన్ఫర్మేషన్ ఫెసిలిటేషన్ సెంటర్) ద్వారా దరఖాస్తులు తీసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ పైలెట్ ప్రజావాణి కార్యక్రమం క్రింద మండల కేంద్రంలోని ఐ.ఎఫ్.సి. సెంటర్ లో సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి రశీదు అందించడం జరుగుతుందని, ఆన్ లైన్ ద్వారా కూడా దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చని అన్నారు. ఐఎఫ్సి సెంటర్ ద్వారా దరఖాస్తుల స్థితిగతులను కూడా తెలుసుకోవచ్చని, ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో దరఖాస్తుల స్టేటస్ సంబంధించిన సమాచారం అందుతుందని అన్నారు. ఐ.ఎఫ్.సి. ద్వారా దరఖాస్తులు సంబంధిత అధికారులకు పైలెట్ ఐటీ సిస్టం ద్వారా చేరుతాయని అన్నారు. ప్రతి నెల మండల స్థాయిలో పబ్లిక్ హియరింగ్ నిర్వహించి ప్రజావాణి దరఖాస్తుల స్థితిగతులపై వచ్చే ఫిర్యాదులకు వెంటనే సంబంధిత అధికారులు సమాధానం చెబుతారని, మండల స్థాయి అధికారులంతా పబ్లిక్ హియరింగ్ కు హాజరు అవుతారని తెలిపారు.పైలట్ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తుపై తీసుకున్న చర్యలను వివరిస్తూ సంబంధిత అధికారులు 30 రోజులలో రిపోర్టు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు.పైలెట్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ, ఎస్.ఓ.పి. లపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సఫర్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు అధికారులకు వివరించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, మధిర నియోజకవర్గ 5 మండలాల అధికారులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు కరీనా, శ్రీహర్ష, అఖిల్ సూర్య, రైతు స్వరాజ్య వేదిక, కిసాన్ మిత్ర, ఏఎస్ డిఎస్, జాగృతి, తదితరులు పాల్గొన్నారు.

# అంతరాత్మ చెప్పేది వినండి..

- ప్రియదర్శిని విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఇన్స్పైర్ ఇగ్నైట్ ఇండియా వారి వ్యక్తిత్వ వికాస సదస్సు
- ప్రసంగాలతో ఉర్రూతలూగించిన శిక్షకులు

**ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**

స్థానిక భక్తరామదాసు కళా క్షేత్రంలో ఇగ్నైట్ ఇన్స్పైర్ సంస్థ ఆధ్వర్యంలో ప్రియదర్శిని విద్యాసంస్థల విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతులు





నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ.. విద్యాసంస్థల ఆధ్యర్యంలో ఇటువంటి కార్యక్రమాలు రాబోయే తరాలను నిర్మించే క్రమంలో ప్రతిభ గల మేధావులను జాతికందించేందుకు నిర్వహిస్తున్నామని తెలిపారు.శక్తివంతమైన యువతకు దిశా నిర్దేశం చేస్తే అద్భుత భారతదేశం చూడగలమని అన్నారు. జీవితంలో నేర్చుకోవలసిన మెలకువలు,తల్లిదండ్రులు,అధ్యాపకులతో మెలగాల్సిన విధానం,గౌరవం,ఒక లక్ష్యం సాధించటానికి కాలవలసిన కార్యాచరణ గురించి విపులంగా వివరించారు.మన మనస్సు చెప్పేది కఠినంగా అనిపించవచ్చని కాని అదే సత్యమని ప్రతి ఒక్కరు నమ్మాలని వక్త రంజిత్ అన్నారు. విద్యార్థులలో అంతర్గతంగా ఉన్న శక్తులను సరైన దిశలో పెట్టుకునే కొన్ని మెలకువలను సంపత్, శ్రవణ్ కుమార్ సోదాహరణంగా వివరించారు. అనంతరం విద్యార్థులు సమాజం పట్ల,విద్యావ్యవస్థ పట్ల తమ అమూల్యమైన ఆలోచనలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక వర్గం, అధ్యాపకేతర డిగ్రీ పి.జి,ఇంజనీరింగ్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ క్రీడలు ప్రారంభం

- పాల్గొన్న ఏరియా జీఎం శాలెంరాజు

**రుద్రంపూర్, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:**

కొత్తగూడెం ఏరియాలో 2025-26 వార్షిక సంవత్సరంనకు వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్లో భాగంగా కొత్తగూడెం ఏరియాలోని ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్, రుద్రంపూర్లో బుధవారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు కబడ్డీ, బాల్ బ్యాడ్మింటన్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ... క్రీడలు మానసిక ఉల్లాసాన్ని శారీరక దారుఢ్యాన్ని, పెంచుతాయని, ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని, క్రీడలలో పాల్గొనడం వలన ప్రతి విషయంలోనూ పాజిటివ్ థింకింగ్ పెరుగుతుందని అందువలన మన వ్యక్తిగత జీవితాలలో ఉన్నత స్థాయిలో ఉండడానికి ఎంతగానో దోహదం చేస్తాయని తెలియజేయడం జరిగింది. గెలుపు ఓటమి లతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తితో ఇటువంటి ప్రమాదాలు (దెబ్బలు) తగిలించు కోకుండా పాల్గొనాలన్నారు, క్రీడలలో పాల్గొను ప్రతివారు



పాజిటివ్ థింకింగ్ తో పాల్గొనాలని రీజినల్, కంపెనీ లెవెల్, కోల్ ఇండియా లెవెల్ లో జరుగు క్రీడలలో పాల్గొని కొత్తగూడెం ఏరియాకు కీర్తి ప్రతిష్టాలు పెంపుందించాలన్నీ క్రీడాకారులకు తెలియజేయండి జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎంతో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ మల్లికార్జునరావు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఎస్ఓటు జిఎం జీవి.కోటిరెడ్డి, ఎజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, డివైపిఎం జి. హరీష్, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైసర్ ఎం.సి పోస్నేట్, మరియు యూనియన్ ప్రతినిధులు, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ భూక్యా.భీముడు, జనరల్ కెప్టెన్ బి. వెంకటేశ్వర్లు, వివిధ క్రీడాల కెప్టెన్స్, క్రీడలలో పాల్గొనుటకు వచ్చిన క్రీడాకారులు ఇతర సభ్యులు పాల్గొన్నారు.




# ఆమె ఆశయ సాధనే మనం ఆమెకు అర్పించే నిజమైన నివాళి: తిలక్

**ప్రభాతవార్త గాంధీ చౌక్:**



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరవనిత చాకలి ఐలమ్మ ఆశయ సాధనే ఆమెకు మనం అర్పించే నిజమైన నివాళి అని ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అద్యక్షులు, ఖమ్మం త్రీ టౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ తెలిపారు. చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం ఖమ్మం నగరం గాంధీ చౌక్ ఏరియాలోని రజక వీధిలో జరిగింది. చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి తిలక్ తో పాటు, రజక సంఘం నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ తెలంగాణలో వెట్టిచాకిరి, దొరల పెత్తనంపై ధైర్యంగా పోరాడిన మొదటి మహిళల్లో చాకలి ఐలమ్మ ఒకరన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు పెడతామని ప్రకటించిన విషయాన్ని తిలక్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో 36వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గూడెపు నాగరాజు, రజక సంఘ నాయకులు దుగ్గి మూర్తి, ఏనుగంటి శంకర్, ధనకొండ శ్రీనివాస్, గంధం కోటేశ్వరరావు, మామిడాల శ్రీనివాస్, పిల్లుట్ల వెంకన్న, తాళ్లూరి వెంకన్న, ధనకొండ సత్యనారాయణ, మామిడాల ఉపేందర్ , 46వ డివిజన్ బీసీ సెల్ అధ్యక్షులు తుపాకుల మధు, తుపాకుల నాగేశ్వరరావు,గరిడేపల్లి రాజేష్, మహిళా నాయకులు పిల్లుట్ల సీత, మామిడాల నాగమణి, సట్టు భారతి, అలవాల ఉష తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కోర్టు ఎదుట ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేత

**ఖమ్మం లీగల్ ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లా కోర్టు ముందు ప్రధాన రహదారిపై ప్రతిరోజూ వాహన రద్దీ అధికంగా ఉంటుంది. ట్రాఫిక్ సిగ్నల్స్ లేకపోవడం వలన న్యాయవాదులు, కక్షిదారులు,కోర్టు సిబ్బంది, అలాగే సాధారణ ప్రజలు రహదారి దాటేటప్పుడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మహిళలు, వృద్ధులు, వికలాంగులు వంటి వారు ప్రత్యేకించి ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది కోర్టు సందర్శకుల భద్రత పరిరక్షణ దృష్ట్యా, ఖమ్మం జిల్లా కోర్టు ఎదుట అత్యవసరంగా ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కె వి చంద్రశేఖర్ రావుకు వినతి పత్రం సమర్పించి న్యాయ సేవాధికారి సంస్థ ద్వారా పోలీస్ కమిషనర్ కు సిఫారసు చేయాలని ఫెడరేషన్ ఆఫ్ లీగల్ ప్రొఫెషనల్ అధ్యక్షుడు తాళ్లూరి దిలీప్ చౌదరి కోరడం జరిగింది వీరితోపాటు కార్యక్రమంలో సింగం జనార్ధన్ టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ పాల్గొన్నారు.

# మున్నేరు బ్రిడ్జిపై ట్రాఫిక్ ఆంక్షలు: ట్రాఫిక్ ఇన్స్పెక్టర్

**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త:**

ఖమ్మం నగరంలోని కాల్వవోడ్డు మున్నేరుపై తీగల వంతెన నిర్మాణం కోసం భారీ యంత్రాలను ఉపయోగిస్తున్న నేపథ్యంలో తేది 11:09:2025 నుండి 14:09:2025 వరకు ప్రతిరోజూ ఉదయం 11:00 నుండి సాయంత్రం 4:00 గంటల వరకు మున్నేరు పాత వంతెనపై వాహనాల రాకపోకలు నిలుపుదల చేస్తున్నట్లు ట్రాఫిక్ఇన్స్పెక్టర్ బెల్లం సత్యనారాయణ తెలిపారు. కావున ప్రజలందరు ఆయా సమయంలో ప్రత్యామ్నాయ మార్గాలలో మీ ప్రయాణం కొనసాగించగలరని విజ్ఞప్తి చేశారు.

## నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు

**అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 10 :**

అశ్వాపురం మండలం జగ్గారం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సున్నం రాంబాబు మాతృమూర్తి సున్నం సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో పరమపదించడంతో వారి చిత్రపటానికి పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పూలమాల వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ



కంచుగట్ల వీరభద్రం,నాయకులు చిలకా వెంకట్రామయ్య, లంకెల రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

**అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 10 :**



మండల కేంద్రంలోని మంచినీళ్ల లక్ష్మయ్య లాండ్రీ షాప్ ఎదురుగా బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించిన అశ్వాపురం మండల రజక సంఘం నాయకులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమె ఆశయాలను మనమందరం ముందుకు తీసుకుపోవాలన్నారు,ఆమె పోరాట పటిమను, ఉద్యమ స్ఫూర్తిని ,నిజాం నిరంకుశత్వానికి ఎదురొడ్డి పోరాడిన వారి చరిత ను కొనియాడారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు గోగినపల్లి సత్యం, మంచినీళ్ల లక్ష్మయ్య, పావురాల లాలయ్య, దునిసరపు మల్లయ్య, కుమ్మరి కుంట్ల శ్రీను, నిమ్మల సత్యం, పావురాల ప్రవీణ్, అద్దంకి భద్రం, అద్దంకి రవి, గోగినపల్లి శివకృష్ణ, దోనెవల్లి వేణు తదితరులు పాల్గొన్నారు.

**- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో**

మొండికుంట గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మొండికుంట మాజీ ఎంపీటీసీ కమటం నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు చిన్నూరి అంతయ్య,రాసమల్ల యల్లయ్య లు పోరాట యోధురాలు చాకలి(చిట్యాల)ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు,ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాక్షేత్రంలో తేల్చుకుందాం

**- 11స్థానాల్లో ఉప ఎన్నికలకు రండి**

**- తులం బంగారం ఎప్పుడు ఇస్తారో చెప్పండి**

**- పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా**

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 10 :**



రాష్ట్రప్రభుత్వం 11అసెంబ్లీ స్థానాల్లో ఉప ఎన్నికలు నిర్వహించాలని అప్పుడే ప్రజాక్షేత్రంలో తేల్చుకుందామని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం స్థానిక బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాళేశ్వరం కూలిందంటూనే 70లక్షల ఎకరాలకు నీళ్ళ ఎలా ఇచ్చారన్నారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులుతెచ్చి అనేక ప్రాజెక్టులు కట్టిందని, ఎన్నో పథకాలు అమలుచేసిందన్నారు. మీరు తెచ్చిన అప్పు ఎక్కడ ఖర్చుపెట్టారో చెప్పాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై గోష్ కమిటీ ఇచ్చిన రిపోర్టు మొత్తం తప్పుల తడకగా ఉందన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్‌పార్టీ మీటింగ్‌కు ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు హాజరుకావాలన్నారు. అవసరమైతే బీఆర్ఎస్ కార్యకర్తలకు సహపంక్తి భోజన కార్యక్రమం కూడా అక్కడే పెడతామన్నారు. జిల్లాలో కల్వకుంట్ల కవిత ప్రభావం నిల్ అన్నారు. గతంలో సీఎంకు కూతురుగా కవితను గౌరవించామని అన్నారు. యువతులకు ఇస్తామన్న తులం బంగారం ఎప్పుడు ఇస్తారో చెప్పాలన్నారు. 11 అసెంబ్లీ స్థానాల్లో ఎన్నికలు నిర్వహిస్తే ప్రజలు కేసీఆర్‌కే పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన 10 అసెంబ్లీ స్థానాలతో పాటు జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానంలో వెంటనే ఎన్నికలు నిర్వహించాలన్నారు. 30 నెలల తర్వాత వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ జడ్పీటీసీ పోశం నర్సింహారావు, మండల, పట్టణ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, కుంటా లక్ష్మణ్, నూకారపు రమేష్, అడపా అప్పారావు, వేర్పుల సురేష్, యాదగిరిగౌడ్, అక్కి నర్సింహారావు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందజేయాలి

**- ప్రిన్సిపాల్, అధ్యాపకులు తిన్నతర్వాతనే విద్యార్థులకు వడ్డించాలి**

**- మణుగూరులో పర్యటించిన భద్రాచలం ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్‌రాజు**

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్10 :**





విద్యార్థులకు మెనూ ప్రకారం సమయానుకూలంగా భోజనం అందజేయాలని, వర్షాలు కురుస్తున్నందున వాతావరణంలో మార్పులు వచ్చాయని, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ పట్ల ప్రత్యేకశ్రద్ధ పెట్టాలని భద్రాచలం ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్‌రాజు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలికల జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి కళాశాల పరిసరాలను, కిచెన్, వంటసామాగ్రితో పాటు స్టోర్‌రూమ్‌లో నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థినిలకు చదువుతో పాటు మంచి పౌష్టికాహారం అందించాలని, వంటచేసిన తర్వాత విద్యార్థినిలకు అందజేసే ముందు ప్రిన్సిపాల్, అధ్యాపకులు తిన్న తర్వాతనే వడ్డించాలన్నారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని, రాత్రిపూట విద్యార్థినిలు ఎట్టిపరిస్థితుల్లో బయటికి రాకూడదని, విషపూరితమైన క్రిమికీటకాలు సంచరించవచ్చునని అందుకు ప్రత్యేకచర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. జీజీసీ వారు సకాలంలో నిత్యావసర వస్తువులు, బియ్యం సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటానని, వైరల్‌ఫీవర్‌తో బాధపడుతున్న విద్యార్థులను ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లి లేదా వైద్యసిబ్బందిని రప్పించి వైద్యపరీక్షలు చేయించాలని, కొంతమందికి ఆయనే స్వయంగా డాక్టర్లకు సమాచారం అందించి వైద్యపరీక్షలు చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**- గోడిశాల రామనాథం**

**పినపాక, ప్రభాతవార్త, సెప్టెంబర్ 10:**



తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో నియోజకవర్గ అభివృద్ధి పథంలో తీసుకువెళ్లేందుకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఎంతో కృషి చేస్తున్నారని ఆ పార్టీ మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం అన్నారు.ఈ సందర్భంగా ఆయన ఇ బయ్యారంలో బుధవారం మాట్లాడుతూ ప్రజల సమస్యలను సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి,సుమారు 125 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించారని ఆయన చెప్పారు. నియోజకవర్గ వ్యాప్తంగా 4500 ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన నిరుపేదలకు కేటాయించడం జరిగిందని, గిరిజన గ్రామాల్లో మట్టి రోడ్ల సమస్యను తొలగించడానికి సిసి,బిటి రోడ్ల నిర్మించడంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కృషి చేశారన్నారు. విద్యా రంగానికి ప్రాధాన్యత ఇస్తూ కొత్త పాఠశాల భవనాలు నిర్మించడం,పాత పాఠశాలలకు మరమ్మత్తులు చేయించడంతో విద్యార్థుల భవిష్యత్తు బలోపేతం అవుతోందని,పార్టీలకు అతీతంగా అభివృద్ధి సంక్షేమ పనులు చేపడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ,అర్హులైన ప్రతి ఒక్కరికి పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేస్తున్న అభివృద్ధి పనులను చూసి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు స్థానిక ఎన్నికలకు ముందె ఆందోళన గురవుతున్నారని గోడిశాల రామనాథం విమర్శించారు. కార్యక్రమంలో మదర్ సాహెబ్,కొండేరు సంపత్, పాయం అప్పారావు,మార్త మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ధీరవనిత చాకలి ఐలమ్మ

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్10 :**

దొరల ఆగడాలను ఢీకొన్న ధీరవనిత, ఆమె తెగింపుతోనే వెట్టిచాకిరీ ముగింపునకు వచ్చిందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం చాకలిఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం సాగిన పోరులో చాకలిఐలమ్మ మమేకమైందని, ఆమె పోరాటంతోనే దొరతనం తోకముడిచిందని అన్నారు. ఆ మహనీయురాలు పోరాటస్ఫూర్తిని ప్రతిఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీరాన్కి నవీన్, పట్టణ అధ్యక్షులు శివసైదులు, మహిళా అధ్యక్షురాలు సౌజన్య, నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్‌రెడ్డి, రహీంపాషా, కూచిపూడి బాబు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## లాభాల వాటా తేల్చి, జీతాలు పెంచంచాలని కాంట్రాక్ట్ కార్మికుల ప్రజభ్నన ముట్టడి

ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :





సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టర్ కార్మికులు లాభాల వాటా తేల్చాలని జీతాలు పెంచాలని హైదరాబాదులోని ప్రజా భవన్ ముట్టడికి సిద్ధమవుతున్న కాంట్రాక్టు కార్మికులు సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు షేక్ యాకుబ్ షావలి, ఎస్ ఏ నబి, భానోత్ రామ్ సింగ్, కొత్తపల్లి రఘు, తెలిపారు, బుధవారం వమాట్లాడుతూ, కాంట్రాక్ట్ కార్మికులు తమ రెక్కలు ముక్కలు చేసుకుని పని చేస్తున్న పూట గడవడం లేదని వారన్నారు. ఇంతకుముందు డిపార్ట్మెంట్లలో పర్మనెంట్ కార్మికులను గోల్డెన్ షేక్ హ్యాండ్ పేరు తోటి వాలంటరీ రిటైర్మెంట్ తో ఖాళీ అయిన డిపార్ట్మెంట్లలో ఇవాళ కాంట్రాక్టు కార్మికులను నియమించుకొని పర్మనెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తున్న అతి తక్కువ వేతనాలు ఇవ్వడం వల్లనే సింగరేణిలో లాభాలు వస్తున్నాయని వారన్నారు. ఈ లాభాలకు కారకులైన కాంట్రాక్టు కార్మికులకు 20వేల రూపాయలు లాభాల్లో వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెంటనే కాంట్రాక్టు కార్మికుల జీతాలు పెంచాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో, తాళ్లూరి కృష్ణ మల్లెల వెంకటేశ్వర్లు, తరుణ్ లింగమూర్తి, జమున గంగా రాజేశ్వరి సైదా చిలకమ్మా శ్రీను చారి లింగం మంజు, లీల దుర్గా తదితరులు పాల్గొన్నారు.

## గొత్తి కోయ గ్రామంలో హెల్త్ క్యాంప్

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



దుమ్ముగూడెం మండలం పర్ణశాల పిహెచ్‌సి పరిధిలో గల బకచింతలపాడు గొత్తి కోయ గ్రామంలో డాక్టర్ రేణుక రెడ్డి బుధవారం హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంపులో గర్భిణీ స్త్రీలు ముగ్గురు బాలింతలు నలుగురు, జ్వరంతో ఉన్నవారికి నలుగురికి రక్త పరీక్షలు చేయడం, మలేరియా టెస్ట్ కూడా చేయడం జరిగింది. వీరికి ఉచిత మందులు ఇవ్వడం జరిగింది. ఐదు సంవత్సరంలోపు పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమాన్ని కూడా తనకి చేయడం జరిగింది. రాపిడ్ ఫీవర్ సర్వేలో ఇంటింటి సర్వే చేయడం యాంటీ లార్వా ఆపరేషన్ చేయడం గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రత గురించి వ్యక్తిగత పరిశుభ్రత గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్‌వీ అమ్మాజీ, హెచ్‌ఏ నాగేశ్వరరావు, ఏఎన్ఎం నర్సమ్మ ఆశాలు పాల్గొన్నారు.

## గ్రామస్థాయి మ్యాపింగ్ ముఖ్యం

**-ఆది కర్మయోగి 2వ రోజు శిక్షణలో పాల్గొన్న వివిధ శాఖల సిబ్బంది**

దుమ్ముగూడెం ప్రభాతవార్త:





కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ఆది కర్మయోగి కార్యక్రమంలో భాగంగా దుమ్ముగూడెం మండలంలోని వివిధ శాఖల సిబ్బందికి, దుమ్ముగూడెం మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం 2వ రోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో వివేక్ రామ్ పాల్గొని, మాట్లాడుతూ.. ఆది కర్మయోగి కార్యక్రమంలో గ్రామస్థాయి మ్యాపింగ్ తయారు చేయడం అత్యంత ముఖ్యమైన విషయమని, గ్రామస్థాయిలో సామాజిక లక్షణాలను గుర్తించి స్థానిక పరిజ్ఞానాన్ని పొందుపరచడం, చర్చించడం, ధృవీకరించడం కీలకమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సిబ్బందికి ఇస్తున్న శిక్షణను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జగదీష్, రిసోర్స్ పర్సన్ బెక్కంటి శ్రీనివాసరావు, పీ.జయవర్ధన్, సహానా సూల్తానా, వెంకటనర్సమ, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెనుబల్లిలో ఘనంగా చిట్యాల ఐలమ్మ వర్ధంతి

పెనుబల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :



వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీర వనిత చిట్యాల ఐలమ్మ 4వ వర్ధంతి బుధవారం పెనుబల్లి మండల కేంద్రం వి.యం బంజర్ లో ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ముందుగా చిట్యాల ఐలమ్మ విగ్రహానికి సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు, రజక వృత్తిదారుల సంఘం సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు పంతంగి వెంకటేశ్వరరావు పూలదండలు వేసి, ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పంతంగి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో పలువురు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో భూస్వాములను ఎదిరించి నిలబడి, కమ్యూనిస్టులకు అంబల మోసిన వీరనారి ఐలమ్మ అని కొనియాడారు. ఆమె 40 వర్ధంతి ఘనంగా జరుపుకోడం ద్వారా నేటి పాలకులు అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను ఎండ కట్టడానికి ఆమెను స్మరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం నాయకులు రేగళ్ల వెంకటేశ్వరరావు, దేవరకొండ వెంకటరావు, బీసీ సంఘం నాయకులు మల్లెల శ్రీనివాసరావు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు పుల్లారావు, గోదా చెన్నారావు, శివ, ఎస్కే అబ్దుల్లా, రాములు నాయక్, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, సావిత్రి తదితరులు పాల్గొని ఐలమ్మకు పూలదండలతో, పూలతో ఘనంగా జోహార్లు అర్పించారు.

## జిల్లా స్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయుడికి సన్మానం

పెనుబల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :



మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. సత్యనారాయణ సన్మాన కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఇటీవల జిల్లా స్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయుడు బహుమతి అందుకున్న సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఇలాంటి బహుమతులు పాఠశాల చరిత్రలో చాలా అరుదుగా లభిస్తాయి అని, సార్ యొక్క పట్టుదల, ప్రణాళికాబద్ధమైన నిర్వహణ, విద్యార్థుల క్రమశిక్షణ, ఉపాధ్యాయుల ఐక్యత వలననే ఈ విజయం సాధించగలిగామని అన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు ఆయనను"మా తండ్రి వంటి ప్రధానోపాధ్యాయులు" అని సంబోధించి తమ కృతజ్ఞతలు తెలిపారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## వార్షిక క్రీడా పోటీలు ప్రారంభించిన జిఎం

ఇల్లందు అర్బన్, సెప్టెంబర్10, ప్రభాతవార్త :



వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోషియేషన్ ఇల్లందు ఏరియా అధ్వర్యంలో స్థానిక రన్స్ అండ్ గోల్స్ స్టేడియం నందు 202526 సంవత్సరానికి సంబంధించిన వివిధ విభాగాల స్థాయి క్రీడలను బుధవారం ఏరియా జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య ప్రెసిడెంట్ వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్, ప్రారంభించారు. ఈ సందర్భంగా జి.యం. వి.కృష్ణయ్య కబడ్డీ, బాల్ బ్యాట్మెన్ పోటీలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. తరువాత ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది సింగరేణిలో ఉద్యోగులకు క్రీడా పోటీలను నిర్వహిస్తున్నదని ప్రతి క్రీడాకారుడు ఉద్యోగం తోపాటు ఆటలలో పాల్గొని తమలోని ప్రతిభను చాటాలని అలాగే క్రీడలలో ఇల్లందు ఏరియా ను కోల్ ఇండియా స్థాయిలో నిలపెట్టి రాణించాలని అన్నారు. కబడ్డీ, బాల్ బ్యాట్మెన్ పోటీలలో కే.ఓ.సి. జే.కే.ఓ.సి ఓసి ఇతర విభాగాలు లతో మ్యాచ్లు తలపడ్డాయి చివరగా ఫైనల్ లో కబడ్డీ మ్యాచ్ లలో కే.ఓ.సి. జే.కే.ఓ.సి ఓసి టీం మరియు బ్యాట్మెన్ లో ఇతర విభాగాలు టీం విజేతగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ అధికారి జాకీర్ హుస్సేన్, చీఫ్ కోఆర్డినేటర్ డిజియం పర్సనల్) అజ్మీర తుకారాం, ఏరియా సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, పర్చేస్ అధికారి దిలీప్ కుమార్,.డి వై.పి.యం. బి. శ్యాం ప్రసాద్ అధికారుల సంఘం నుంచి నాగేశ్వర్ రావు, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘం జే.వెంకటేశ్వర్లు, కార్యదర్శి సీనియర్ పర్సనల్ ఆఫీసర్ వి.అజయ్, మరియు క్రీడా సమన్వయ కర్త కాలవల వెంకటేశ్వర్లు, జనరల్ కెప్టెన్ దాట్ల శ్రీకాంత్ మరియు ఇతర క్రీడ కారుకు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ పట్టివేత

**- పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసిన పోలీసులు**

బూర్గంపహాడ్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల పరిధిలోని బుడ్డగూడెం కేంద్రంగా అక్రమ ఇసుకను తరలిస్తున్న లారీ పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఎస్సై మేడా ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం బుడ్డగూడెం పరిధిలో అక్రమ ఇసుకను రవాణా చేస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు బుధవారం తెల్లవారుజామున బూర్గం పహాడ్ అదనపు ఎస్ఐ నాగబిక్షం సిబ్బందితో వెళ్లి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీ టీ.ఎస్.36 టి 4438నెంబర్ కలిగిన లారీను పట్టుకొని గా డ్రైవర్ పారిపోయాడు. లారీను స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మేడా ప్రసాద్ తెలిపారు.

## ప్రజా పోరాటాలకు స్ఫూర్తి ఐలమ్మ

### సిపిఎం, సిఐటియు నాయకులు

**దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త) :**

ప్రజా పోరాటాలకు స్ఫూర్తి చిట్యాల ఐలమ్మని సిఐటియు జిల్లా కోశాధికారి పిట్టల అర్జున్ అన్నారు. బుధవారం సిపిఎం పార్టీ మండల కార్యాలయం సుందరయ్య భవన్ లో చిట్యాల ఐలమ్మ వర్ధంతిని ఘనంగా



నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి సీనియర్ నాయకులు దొడ్డ లక్ష్మీనారాయణ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి మండల కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా కోశాధికారి పిట్టల అర్జున్, జిలకర పద్మ హాజరై మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ ప్రజా పోరాటంలో దారి చూపిన వీరమాత అని సాయుధ పోరాటానికి ఆమె భూ సమస్య వేదిక అయింది అన్నారు. తొలి పోరాటానికి నాంది పలికి దొరలు ఆక్రమించిన భూములపై ప్రతిఘటించి విజయం సాధించిందన్నారు. ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొలికి పోగు శ్రీనివాసరావు, సిఐటియు నాయకులు మురహరి రఘు, కొలిగిపోగు పెద్ద వెంకటేశ్వరరావు, సిఐటియు నాయకులు సూరమ్మ, శాంతి, పద్మ, లక్ష్మి ,వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతి

**దమ్మపేట, సెప్టెంబర్ 10, (ప్రభాతవార్త**

మండలంలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జారె మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్మరణీయ స్థానాన్ని సంపాదించిన గొప్ప ఉద్యమకారిణి అని అన్నారు. పేద కుటుంబానికి చెందిన ఆమె న్యాయం కోసం భూస్వాముల అన్యాయానికి ఎదురు నిలబడి రైతాంగానికి ధైర్యం నూరిపోసిన మహిళగా చరిత్రలో నిలిచారన్నారు. తనంతట తాను కూలి పని చేస్తూనే పేద్ద



కుటుంబాల బాధలు తనవిగా భావించి అణగారిన వర్గాల కోసం పోరాడారన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆమె చూపిన త్యాగం ధైర్యం నేటి తరానికి స్ఫూర్తిదాయకం కావాలన్నారు. భూస్వాముల అణచివేతకు లోనుకాకుండా సాధారణ మహిళ కూడా సమాజంలో మార్పు తీసుకురాగలదని తన జీవితంతో నిరూపించారని, ఐలమ్మ పోరాటం వలనే గ్రామీణ ప్రజలకు వారి భూమిపై హక్కులు దక్కాయని, అణగారినవర్గాలకు గౌరవం లభించిందని, మహిళల శక్తి ఏ స్థాయిలో మార్పు తీసుకురాగలదో ఆమె చూపిన మార్గమే నేటికీ మనందరికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నేటి యువత మహిళలు ఐలమ్మ జీవితం వారి సేవలను ఆదర్శంగా తీసుకొనిసమాజ అభివృద్ధి కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్లు అదుపులోకి తీసుకున్న పోలీస్‌లు

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త):**

సరైన అనుమతులు లేకుండా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పోలీస్‌లు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. మండలంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను పోలీస్‌లు పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## ఓటర్ల తుది జాబితా ప్రకటన

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త):**

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని పోలింగ్ కేంద్రాల,



ఓటర్ల తుది జాబితాను ప్రచురించారు. స్థానిక ఎంపిడిఓ అప్పారావు ఎంపిటిసి, జెడ్పీటిసి ఎన్నికలకు సంబంధించి మండలంలోని ఓటరు జాబితాను విడుదల చేసి నోటీస్ బోర్డులో ఉంచారు.. అశ్వారావుపేట మండలంలో మొత్తం 60 పోలింగ్ కేంద్రాలకు గాను 30699 ఓటర్లు ఉండగా వీరిలో పురుషులు 14,927, మహిళలు 15,770, ఇతరులు ఇద్దరు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ కార్యాలయంలో ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త):**

అశ్వారావుపేట మున్సిపాలిటీ కార్యాలయంలో బుధవారం చాకలి



ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ సిబ్బంది ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ రజాకారుల పాలనలో అనగారిన ప్రజల తరఫున పోరాటం చేసిన ఆమె పోరాట ప్రతిమను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే జారె పర్యటన

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త):**

నేడు అనగా గురువారం స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పర్యటించి పలుఅభివృద్ధి పనుల ప్రారంభంతో పాటు, సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేయనున్నారు. మండలంలోని తిరుమలకుంట, ఆసుపాక, నారాయణపురం గ్రామాలలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ, బచ్చువారిగూడెంలో రూ.12 లక్షల వ్యయం తో అంగన్‌వాడీ భవనంకు శంకుస్థాపన, ఊట్లపల్లిలో విద్యుత్ ఘాతం తో మృతి చెందిన వ్యక్తి కుటుంబ సభ్యులకు రూ. 5లక్షల చెక్కు అందజేత,అశ్వారావుపేటలో రూ.13.81కోట్ల వ్యయంతో నిర్మించే బిటి రోడ్డు నిర్మాణం పై విలేకర్లతో సమావేశం, నారంవారిగూడెంలో రూ. 4లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులు ప్రారంభం, అచ్యుతాపురం పంచాయితీ దిబ్బ గూడెంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఎంపీపీఎస్ ప్రహరీ కి శంకుస్థాపన చేయనున్నారని అధికారులు, నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.




## కాండం తొలిచే పురుగుపట్ల అప్రమత్తంగా ఉండాలి

### వరిపొలాలను క్షేత్రస్థాయిలో సందర్శించి వ్యవసాయాధికారిణి రామడుగు వాణి

**కూసుమంచి, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త) :**

వరిలో ప్రస్తుతం కాండం తొలిచే పురుగు వ్యాపిస్తుందని, రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి అన్నారు. కూసుమంచి మండలంలోని భగత్ వీడు గ్రామంలో వరి పొలాలను ఏవో వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాండం తొలిచే పురుగు అంకురం నుండి చిరుపొట్ట దశలో ఆశిస్తే, ఈనే



దశలో గింజలకు పోషక పదార్థాలు అందక, గింజలన్నీ తాలు గింజలుగా మారి తెల్ల కంకులు ఏర్పడతాయన్నారు. రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ పురుగు వ్యాప్తికి ఆలస్యంగా లేదా ముదురు నారు నాటడం, కరువు పరిస్థితులు, తక్కువ రాత్రి ఉష్ణోగ్రతలు, సూర్యరశ్మి రోజుకు 7 గంటల కంటే తక్కువ, నత్రజనికి సంబంధించిన ఎరువులను మోతాదుకు మించి వాడటం ఈ పురుగు ఉధృతికి అనుకూలమైన పరిస్థితులు అని తెలిపారు. చదరపు మీటరుకు ఒక తల్లి పురుగు లేదా గ్రుడ్ల సముదాయం లేదా 10 శాతం చచ్చిన మొవ్వులు లేదా లింగాకర్షక బుట్టలలో వారానికి బుట్టకు 2530 మగరెక్కల పురుగులు గమనించిప్పుడు మాత్రమే సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. వ్యాప్తిని బట్టి, సస్యరక్షణ మందులైన క్వినాల్ ఫాస్ 2 మి.లీ, లేదా ప్రొఫెనోఫాస్ 2 మి.లీ, లేదా ఎసిఫేట్ 75 ఎస్.పి 1.5 గ్రా. లేదా క్లోరంట్రానిలిప్రోల్ 18.5 ఎస్.సి 0.3 మి.లీ, లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్.పి 2 గ్రా, లేదా టెట్రానిలిప్రోల్ 0.5 మి.లీ లీటరు నీటికి కలిపి మందులను మారుస్తూ పిచికారీ చేయాలి. వరిలో అగ్గితెగులు గమనించినట్లయితే ట్రైసైక్లోజోల్ మందును పిచికారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సౌమ్య, రవీందర్, రైతులు పాల్గొన్నారు.

## రుణం ఇప్పిస్తానాని కమీషన్ తీసుకున్నాడు అడిగితే అసభ్యంగా దూషిస్తున్నాడు

### పోలీసులను ఆశ్రయించిన బాధితుడు

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త):**

ఓ వ్యాపారికి రుణం ఇప్పిస్తామని చెప్పి...కమీషన్ ముందుగానే తీసుకున్నాడు ఒకరు, రుణం ఇప్పించలేదేమని అడిగితే కులం పేరుతో అసభ్య పదజాలంతో దూషించి బెదిరిస్తున్నాడని బాధితుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి బుధవారం నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఇందుకు సంబంధించి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని మంగాపురంతండాకు చెందిన ధీరావత్ రాధాకృష్ణమూర్తి అనే వ్యాపారికి ఓ ప్రవేట్ ఫైనాన్స్ కంపెనీకి చెందిన ఉద్యోగి ఫోన్ చేశాడు. మీ సిబిల్ బాగుందని, 11 శాతం వడ్డీకి రూ.40 లక్షలు ఇప్పిస్తానని నమ్మబలికాడు. అందుకు రూ.40 వేలు ఇవ్వాలని కోరారు. అందులో భాగంగా రూ.20 వేలను ఫోన్ పే ద్వారా చెల్లించారు. కానీ రుణం ఇప్పించకుండా తప్పించుకుని తిరుగుతున్నాడని బాధితుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే, తన పరిస్థితి ఏమిటీ అని ప్రశ్నిస్తే నీ ఇష్టం వచ్చింది చేసుకో అంటూ బెదిరిస్తున్నాడని ఆయన వాపోయాడు. రుణం ఇప్పిస్తామని చెప్పి తనను మోసం చేసిన సదరు వ్యక్తి పై తగిన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని బాధితుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి స్థానిక పోలీసులను ఆశ్రయించాడు.

# వారం రోజుల్లో జీతాలు అందేలా చర్యలు తీసుకుంటా.. మంత్రి హామీ..

**కొణిజర్ల సెప్టెంబర్ 10 ప్రభాత వార్త:**

వేతనాలు రాక గత ఐదు నెలలుగా పస్తులతోనే పాఠాలు బోధిస్తున్నా కానీ ప్రభుత్వానికి కనికరం లేకుండా పోయిందని గిరిజన గురుకుల కళాశాలలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులు ముక్తకంఠంతో ఆవేదన వ్యక్తం చేస్తూ, వెంటనే జీతాలు విడుదల చేసి ఆదుకోవాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి కి వినతి పత్రం అందించినారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 17 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కళాశాలల్లో పనిచేస్తున్న గిరిజన గురుకుల పార్ట్ టైం అధ్యాపకులు గత ఐదు నెలలుగా జీతాలు లేక ఎన్నో అవస్థలు పడుతున్నామని,ఇట్టి విషయంపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గిరిజన గురుకుల పార్ట్ టైం ఆధ్యాపకులు మంగళవారం నాడు ప్రజాభవన్లో సంబంధిత శాఖ అధికారులకు విషయాన్ని తెలియజేయగా, ప్రజావాణి నోడల్ ఆఫీసర్ జి చిన్నారెడ్డి



స్పందించి సచివాలయంలో గిరిజన శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణరావు దృష్టికి తీసుకెళ్లి రాష్ట్ర సచివాలయం మంత్రి ఛాంబర్లో సమావేశపర్చారు. ఈ సందర్భంగా అధ్యాపకుల బృందం మాట్లాడుతూ అరకొర జీతాలతో కొన్ని సంవత్సరాలుగా ఐఐటి, నీట్ బోధనలో ఉన్న తాము గిరిజన పేద విద్యార్థులకు కార్పొరేట్ కి ధీటుగా నీట్,ఐఐటి సీట్లు అన్ని పరీక్షలలో ఉత్తమ ఫలితాలు అందించామని మంత్రికి తెలిపి, జీతాలు విషయం హెడ్ ఆఫీస్ లో ఉన్న ఉన్నతాధికారులకు అడుగగా రెన్యువల్ ఆర్డర్స్ రాలేదని ఫైనాన్స్ అప్రూవల్ కాలేదని కారణాలు చెబుతూ గత ఐదు నెలలుగా జీతాలు ఇవ్వకుండా మభ్యపెడుతున్నారని, జీతాలు లేకుండా పస్తులతో పాఠాలు బోధించడం, కుటుంబాలను గడపడం సమస్యగా మారిందని తమ గోడును వెళ్ళబోసుకున్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన గిరిజన సంక్షేమ శాఖా మంత్రి సానుకూలంగా స్పందించి సమస్యను వారం రోజుల్లో పరిష్కరించి జీతాలు అందేలా చేస్తానని స్పష్టమైన హామీ ఇచ్చారని అధ్యాపకులు తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 17 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కళాశాల పార్ట్ టైం అధ్యాపకులు శివశంకరాచారి, సత్యనారాయణ,ఓం ప్రకాష్,అశోక్ , నాగరాజు దంతెనపల్లి,బాలరాజు, విజయ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత మాదకద్రవ్యాల వైపు యువత వెళ్లొద్దు

**కారేపల్లి సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**

యువకులు నిషేధిత మాదకద్రవ్యాల జోలికి వెళ్లవద్దని డ్రగ్స్ ప్రాణాలను అరించి వేస్తాయని కారేపల్లి రూరల్ సిఐ తిరుపతి రెడ్డి అన్నారు.సింగరేణి మండలం రేలకాయలపల్లి గ్రామంలో గల ఎకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ నందు బుధవారం సైబర్ నేరాలు, బాలల రక్షణ, పోక్సో చట్టం, ఈవ్ టీజింగ్ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ తిరుపతి రెడ్డి మాట్లాడుతూడ్రగ్స్ తీసుకుంటూ కొంతమంది విద్యార్థులు తమ లక్ష్యాలను మరిచిపోతున్నారని అది చాలా ప్రమాదకరమన్నారు.మాదకద్రవ్యాలకు అలవాటు పడితే జీవితంలో ఏమీ సాధించ లేమని ఆరోగ్యం పాడుచేసుకోవడమే మిగులుతుందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకుని మనం చేసే కార్యక్రమాల ద్వారా కొందరైన మారితే అదే మాకు సంతృప్తి.ఇస్తుందన్నారు.విలువైన జీవితాన్ని మత్తు కో సం తాకట్టు పెట్టొద్దన్నారు .విద్యార్థులు, యువకులు చెడు స్నేహాలకు





దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు వారి పిల్లల ప్రవర్తనను చాలు అన్నారు మేము డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేస్తుకాలేజీలు, పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుంటేనే వంద శాతం నిర్మూలించగలమన్నారు. భావి భారత పౌరులుగా ఉన్నత శిఖరాలను అధిరోహించే లక్ష్యంతో ముందుకెళ్తున్న విద్యార్థులు అనేక అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. డ్రగ్స్ మహమ్మారి యువ శక్తిని నిర్వీర్యం చేస్తుందని, నిషేధిత మాదక ద్రవ్యాల దూరంగా యువత ఉండాలన్నారు.దేశ అభివృద్ధి కోసం దోహదపడే సాంకేతికతను మంచి పనుల కోసం ఉపయోగించుకోవాలని, వాటిని దుర్వినియోగం చేయకూడదని అన్నారు. పేద విద్యార్థుల చదువుల కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకుని ఉన్నత ఆశయంతో లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు.విద్యార్థులు సైబర్ క్రైమ్స్ బాధితులుగా మారకూడదని, సైబర్ బుల్లీయింగ్‌పై అవగాహన పెంచుకోవాలని, సానుకూల ఆలోచనలు పెంపొందించుకోవాలని సూచించారు. పోక్సో చట్టం గురించి వివరించి, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు.అదే విధంగా ఎస్ఐ బైరు గోపి మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలని, ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని, దేశమునకు గౌరవాన్ని తీసుకువచ్చిన మహానుభావులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీ ప్రశాంత్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ హరీష్ కుమార్, ఉపాధ్యాయులు రాజిత్ కుమార్, సౌరభ్, సెంథిల్ నాథన్, భాగ్యశ్రీ, అజయ్ తదితరులు పాల్గొన్నారు

# చాకలి ఐలమ్మ ఘన నివాళులు..

**కొణిజర్ల సెప్టెంబర్ 10 ప్రభాత వార్త:**

మండల కేంద్రంలో సాయుధ పోరాట వీరనారీమణి చాకలి (చిట్యాల) ఐలమ్మ 40వ వర్ధంతి చెరుకుమల్లి కుటుంబరావు అధ్యక్షతన బుధవారం ఘనంగా జరిగింది. ఐలమ్మ చిత్రపటానికి సిపిఐ(ఎం) మండల సీనియర్ నాయకులు కొప్పుల కృష్ణయ్య పూలమాల వేశారు. అనంతరం తాళ్లపల్లి కృష్ణ మాట్లాడుతూ సాయుధ రైతాంగ పోరాటం పూర్వ రంగంలో చాకలి (చిట్యాల) ఐలమ్మ చూపించినటువంటి వీర ధైర్య సహసాలు తెగువ సాయుధ పోరాటాన్ని ముందుకు నడిపించింది అనడంలో ఎలాంటి సందేహం లేదని. గత్యంతరం లేని పరిస్థితుల్లో హైదరాబాద్ సంస్థానాన్ని కమ్యూనిస్టులు వశం చేసుకునేటటువంటి సమయం ఆసన్నమైయిన ప్పుడు,నైజాం నవాబు భారత ప్రభుత్వం కాళ్ళ మీద పోయి పడి అటు పిమ్మట సర్దార్ వల్లభాయ్ పటేల్ సైన్యాలు తెలంగాణా ప్రాంతానికి వచ్చి ఇక్కడ తెలంగాణ ప్రాంతంలోనే నాలుగు వేల మంది కమ్యూనిస్టులను చంపి పొట్టన పెట్టుకున్నటువంటి చరిత్ర తెలిసిందే కానీ నేడు ఆ చరిత్రను మరుగుపరిచి రెండు మతాలకు



మధ్యన జరిగినటువంటి పోరాటంగా తెలంగాణ సాయుధ పోరాటాన్ని వక్రీకరించటం కోసం మతోన్మాదులు పెద్ద ఎత్తున కుట్రలు సాగిస్తు న్నారు. చైతన్యాన్ని ఈనాటి తరానికి అందించా ల్సిన బాధ్యత మన మీద ఉందని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మోత్కూరు వెంకటేశ్వ రరావు,తాళ్లపల్లి విజయ,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శ్రీకారం

**కామేపల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం పండితాపురం గ్రామం లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పను లకు బుధవారం శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమం లో హౌసింగ్ ఏఇ సౌమ్య, పంచాయతీ కార్యదర్శి శంకర్,జిల్లా కాంగ్రె స్ నాయకులు మద్దినేని రమేష్ బాబు, కొండాయిగూడెం సొసైటీ అధ్యక్షులు ధని యాకుల హనుమంతరావు,ఇందిరమ్మ క మిటీ సభ్యులు అంబడిపూడి శ్రీనివాసరా వు,బత్తుల ఉపేందర్,మండల యువజ న కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్ల వేణు,మహిళ అధ్యక్షురాలు దారావత్ అనురాధ,సీని యర్ నాయకులు తోటకూరి భద్రయ్య,దా రావత్ శంకర్,కొమ్మినేని శ్రీనివాసరావు,చ ల్ల హరి,అయితనబోయిన నాగేశ్వరరావు, ఇందిరమ్మ లబ్దిదారులు పాల్గొన్నారు.






## ఇల్లందు ప్రధాన రహదారి మరమ్మతులు చేయాలి

**కారేపల్లి సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**



ఇల్లందు ఖమ్మం ప్రధాన రహదారి మార్గం గాంధీనగర్ గేటు వద్ద కొమ్ముగూడెం నుంచి గాంధీనగర్ వరకు ఇల్లం దు ప్రధాన రహదారిపై పడిన గుంటలమయమై ప్రమాదకరంగా మారాయని వాటిని మరమ్మతులు చేయాలని సిపిఎం గాంధీనగర్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా గాంధీ నగర్ గేటు వద్ద జరిగిన నిరసనను ఉద్దేశించి సిపిఎం సింగరేణి మండల కార్యదర్శి కే నరేంద్ర మాట్లాడుతూ ఈ మార్గంలో వాహనాలు నడపడం డ్రైవర్లకు కత్తి మీద సాముగా మారిందని ప్రయాణికులకు నరకాన్ని తలపిస్తున్నదని ఇంత జరుగుతున్న ప్రభుత్వం కనీసం మరమ్మతులు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే సైతం నిత్యం ఈ రహదారులపై తిరుగుతూ ప్రజల ఎదుర్కొంటున్న సమస్యను గమనించకపోవడం విచారకరమన్నారు. సర్వేనెంబర్ ప్రజా సమస్యల పట్ల ప్రజాప్రతినిధుల చిన్న సూపుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ రోడ్డు సమస్యను ప్రభుత్వం వెంటనే స్పందించి నిర్మించాలని లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో ఉధృతమైన పోరాటాలు చేస్తామని కే నరేంద్ర హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు వజ్రామారావు మండల కమిటీ సభ్యులు కేశగాని ఉపేందర్, సీనియర్ నాయకులు కేశగాని రామ్మూర్తి, ఈసాల పగడయ్య ఎజు రత్నం, రాగూరి రమేష్, ఎండి ఇస్మాయిల్, కే నీలిమ పాల్గొన్నారు.

## వెంకట్యా తండాలో సీసీ కెమెరాలు ఏర్పాటు

**కారేపల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త.**



కారేపల్లి మండలం, వెంకట్యా తండా రెండో వార్డులో బుధవారం సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. దొంగతనాలు, గొడవలు, అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా లోహిత శ్రీ ఫౌండేషన్ వెంకట్యా తండా ప్రజలకు భరోసా కల్పించింది. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బానోత్ బాలు నాయక్ రూ.20 వేలు ఆర్థిక సహాయం చేసి తండా రెండో వార్డులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ తండాలో ఎటువంటి సంఘటనలు జరిగిన సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంటాయన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ బాలునాయక్ ను కొనియాడారు. ఈ కార్యక్రమంలో భూక్య రామ్ సింగ్, బానోత్ సెట్రామ్, భుక్య బావుసింగ్ గుగులోత్ బాలాజీ, భూక్య బిచ్చు, బానోత్ ప్రేమ్ కుమార్, ఆంగోత్ శివ, బానోత్ ఇంద్రజిత్ నాయక్ పాల్గొన్నారు.

## కోమట్లగూడెంలో సొసైటీ సేల్ పాయింట్ ప్రారంభం

**కారేపల్లి : సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**



కారేపల్లి సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం కోమట్ల గూడెం గ్రామంలో సేల్ పాయింట్ ప్రారంభించారు. రైతు లను యూరియా ఇబ్బందులు తొలగించటానికి కోమట్లగూడెంలో సేల్ పాయింట్‌ను ఏర్పాటు చేశారు. సేల్ పాయింట్‌ను సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై బైరు గోపీ, ఏవో బీ.అశోక్‌కుమార్ ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంత రైతులు కోమట్లగూడెం ఎరువుల విక్రయ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యూరియా డిమాండ్‌ను అధికమించటానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేస్తుందన్నారు. సింగరేణి మండలంలో మరిన్ని సేల్ పాయింట్ల ఏర్పాటుకు ప్రతిపాధించిచటం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, మర్సకట్ల రోషయ్య, కొత్తూరి రామారావు, దేగల ఉపేందర్, సీఈవో బల్లు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# దొరల నిరంకుశ పాలనను వ్యతిరేకించిన చాకలి ఐలమ్మ...

**- వర్ధంతి సభలో ఎమ్మెల్యే....**

***సత్తుపల్లి సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :***

తెలంగాణ సాయుధ పోరాటంలో దొరల నిరంకుశ పాలనకు దీటుగా పోరాడిన వీర వనిత కామ్రేడ్ చాకలి ఐలమ్మని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఎంసూర్ రోడ్ లో దోబీ ఘాట్ వద్ద స్వర్గీయ కామ్రేడ్ చాకలి ఐలమ్మ విగ్రహానికి 40 వ వర్ధంతి సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే దంపతులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ఆనాడు నిజాం నిరంకుశ పాలనకు, ఎదురొడ్డి కొడవాలి చేతబట్టి వీరోచితంగా పేద ప్రజల హక్కుల కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మని కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజల రాణి, సత్తుపల్లి రజక సంఘం అధ్యక్షులు విరివాడ భూషణం, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, డిసిసిబి డైరెక్టర్ చల్లగుళ్ల కృష్ణయ్య, చల్లగుండ్ల నరసింహారావు, కమల్ పాషా, పింగళి శామ్యూల్, రామ్ మూర్తి, శ్రీను, కోటేశ్వరరావు, సుబ్బారావు, రాధా కృష్ణ, సత్యనారాయణ, రజక సంఘం నాయకులు, పాల్గొన్నారు.



# రజాకార్లను తరిమికొట్టినవీర వనిత చాకలి ఐలమ్మ...

**- వర్ధంతి సభలో జిల్లా బీసీ నేత శ్రీనివాస్**

***సత్తుపల్లి సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :***

రజాకార్ల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ పొలిమేరల వరకు తరిమికొట్టిన వీరవనిత తెలంగాణ తల్లి చాకలి ఐలమ్మ అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ అన్నారు. సత్తుపల్లి ప్రధాన రహదారి బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ వద్ద చాకలి ఐలమ్మ విగ్రహానికి బుధవారం 40వ వర్ధంతి సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కే నరసింహ తో కలిసి బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణా బిడ్డలుగా ఈ ప్రాంతంలో నివసించే ప్రతి వ్యక్తి చాకలి ఐలమ్మ రక్త బిందువులు గా ఆమె యొక్క ఉద్యమ స్ఫూర్తి నీ గుండెల్లో నింపుకొని మన హక్కుల సాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. గతం లో రాజకీయా పార్టీ నాయకులు తెలంగాణ ఉద్యమ కారులు ఆమె యొక్క స్ఫూర్తి తోనే తెలంగాణా రాష్ట్రాన్ని



సాధించుకున్నాం అని చెప్పిన విషయాన్ని గుర్తించుకొని 79 సవంత్సరాల స్వతంత్ర భారతద్నేశ లో విద్య, ఉద్యోగ ,రాజకీయ రంగాల్లో దోపిడీ కీ గురవుతున్న బీసీ సమాజం చేస్తున్న 42 శాతం ఉద్యమం లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోరజక సంఘము సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు విరివాడ నాగభూశనం, బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెలి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి టోపీ శ్రీను, యువజన విభాగం నియోజకవర్గం అధ్యక్షులు మరీదు ప్రసాద్, తెలగారపు అప్పారావు ,కంటే అప్పారావు ,రామూర్తి, సాంబా, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరించాలి

**- పెండింగ్ వేతనాలను చెల్లించాలి**

**- కల్లూరు మున్సిపల్ వర్కర్ సమావేశంలో**

**ఏఐటియుసి జాతీయ సమితి సభ్యులు బి. జి. క్లైమెంట్**

***కల్లూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:***

నూతనంగా ఏర్పడిన కల్లూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కరించాలని ఏఐటీయూసీ జాతీయ సమితి సభ్యులు, ఖమ్మం నగర కార్పొరేటర్ బి. జి. క్లైమెంట్ అధికారులను కోరారు. బుధవారం కల్లూరు మున్సిపల్ కార్మికుల సమావేశం కల్లూరు మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ వజీర్ మియా అధ్యక్షతన జరిగింది .ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన ఖమ్మంలోని అంబేద్కర్ భవన్ నందు తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రీ. నెం .బి 1682 (ఏఐటియుసి అనుబంధం) జిల్లా మూడవ మహాసభ జరగనుందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.. ఈ మహాసభలలో మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను, వాటిని పరిష్కరించడానికి కావలసిన భవిష్యత్తు కార్య చరణను ఎంచుకోనున్నారు. నూతనంగా ఏర్పడిన కల్లూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులు వేతనాలు లేక ఇబ్బంది



పడుతున్నారన్నారు . గ్రామ పంచాయితీతో పోలిస్తే మున్సిపాలిటీలో పారిశుద్ధ్య పనులు ఎక్కువ స్థాయిలో ఉంటాయని తద్వారా నూతనంగా ఏర్పడిన కల్లూరు మున్సిపాలిటీలో అదనంగా పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని ఆయన ఈ సందర్భంగా అధికారులకు విజ్ఞప్తి చేశారు. వీలైనంత త్వరగా మున్సిపల్ కార్మికులకు పీఎఫ్ , ఈఎస్ఐ ల సౌకర్యాలను కల్పించి వారికి జీవో నెంబర్ 60 ప్రకారం జీతాలను మంజూరు చేయాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు దామాల దయాకర్, ఎన్ కృష్ణ, బి ఉపేందర్, కల్లూరు మున్సిపాలిటీ అధ్యక్షులు ఊడల కృష్ణమూర్తి, సహాయ కార్యదర్శిలు ప్రకాష్, చింతల శ్రీను, ఉపాధ్యక్షురాలు మోదుగు సీతమ్మ, గొల్లమందల యశోద, కోశాధికారి అంజలి, నాయకులు చిన్న వెంకటేశ్వర్లు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో సర్ఫేస్ పోస్టులను భర్తీ చేయాలి...

**- సి.హెచ్.పి సమావేశంలో క్రాంతి కుమార్**

***సత్తుపల్లి సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :***

సత్తుపల్లి పట్టణంలో సింగరేణి జే.వి.ఆర్ సి.హెచ్.పి లో ఫిట్ సెక్రటరీ పోగుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం జరిగినసమావేశంలో బ్రాంచ్ సెక్రటరీ క్రాంతి కుమార్ పాల్గొనిమాట్లాడుతూ జే.వి.ఆర్ సి.హెచ్.పి లో డిప్యూటేషన్ పై ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని సింగరేణిలోనే అత్యధికంగా సత్తుపల్లి సి.హెచ్.పి నుండి బొగ్గురవాణాజరుగుతున్నప్పటికీ ఉద్యోగులు డిప్యూటేషన్ పై ఉండటం వల్ల ఇన్సెంటివ్ రావడంలేదని ఆయన అన్నారు. ఐ.ఈ.డి నార్మ్స్ ప్రకారం మ్యాన్ పవర్ ఏర్పాటు చేయాలని , సుదీర్ఘకాలంగా ఏరియాలో జనరల్ అసిస్టెంట్ , ఎలక్ట్రిషన్స్ , వివిధ డిజిగ్నేషన్లో ఉన్నటువంటి సీనియర్ ఉద్యోగులకు వారి సీనియార్టీ ఆధారంగా సర్ఫేస్ పోస్ట్ లు భర్తీ చేయాలని కోరారు. కొత్తగా వచ్చిన సర్క్యులర్ ప్రకారంగా కాకుండా గతంలో ఉన్న విధంగా ఏరియాలోని సీనియార్టీ



ఆధారంగా సర్ఫేస్ లో వివిధ డెసిగ్నేషన్లో ఉద్యోగులను భర్తీ చేసి ఉద్యోగుల ఆరోగ్యంసంక్షేమానికి కృషి చేయాలని కోరారు. కొత్తగూడెం నుండి సత్తుపల్లి డిప్యూటేషన్ పై చేస్తున్న ఉద్యోగుల కొరకు సింగరేణి యాజమాన్యం బస్సు సౌకర్యం కల్పించాలని కాంత్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో జే.వి.ఆర్ సి.హెచ్.పి ఐఎన్టీయూసీ నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.




# నూతన శారీషాపును ప్రారంభించిన ఎమ్మెల్యే...

***సత్తుపల్లి సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:***



సత్తుపల్లి పట్టణంచింతలపాటి రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన శారీస్ షాప్ ను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు బుధవారం ప్రారంభించారు. పాత్రికేయ వృత్తిలో ఉంటూ మరోపక్క వ్యాపార రంగం వైపు రాణించాలని దృక్పథంతో మునీర్ నూతన షాహినా కాలక్షన్స్ షాప్ ను ఏర్పాటు చేయటం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే దంపతులు అన్నారు. వ్యాపారం దినదినాభివృద్ధి చెందుతూ మరింత లాభాలు గడించాలని మునీరు దంపతులను వారు కొని యాడారు. ఈ కార్యక్రమం లో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ తోటసుజలా రాణి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, డిసిసిబి డైరెక్టర్ చల్లగుళ్ల కృష్ణయ్య, చల్లగుండ్ల నరసింహారావు, కమల్ పాషా, పింగళి శామ్యూల్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా ప్రకటన

***కల్లూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:***



త్వరలో జరగబోయే ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలకు గాను మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలకు ఎన్నికల ఓటర్ల జాబితాను ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో చంద్రశేఖర్ ప్రకటించారు. మండలంలోని పలు పార్టీల ప్రతినిధులు ప్రజలు స్థానిక ఎన్నికలకు సహకరించాలని కోరారు. అందరికీ అందుబాటులో ఓటర్ల జాబితాను ఆయా గ్రామ పంచాయతీలలో అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు.

# విలేకరి వేము మోహన్ బాబు సంతాప సభ

***కల్లూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త***

కల్లూరు మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన వేము మోహన్ బాబు అకాల మృతి చెందడం పట్ల కల్లూరు మండలం ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా మీడియా మిత్రులు వారి స్వగ్రామానికి చేరి ఆయన చిత్రపటానికి నివాళులర్పించి ఆయన గత నాలుగు సంవత్సరాలుగా కలం కార్మికునిగా ఉంటూ సేవలను స్మరించుకున్నారు. ఆ కుటుంబాన్ని సందర్శించి కుటుంబానికి ఓదార్పును, ధైర్యాన్ని ఇచ్చారు. అదేవిధంగా సిపిఐ జిల్లా మండల నాయకులు క్లైమేట్, తోట రామాంజనేయులు, దామాల దయాకర్ రావులతోపాటు కాంగ్రెస్ నాయకులు భాగం ప్రభాకర్ రావు, బిఆర్ఎస్ నాయకులు మాజీ జెడ్పిటిసి కట్ట అజయ్ కుమార్, లక్కినేని రఘు లతోపాటు ప్రజా సంఘాల నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## రైతులు యూరియా కోసం రోడ్డెక్కిన ప్రభుత్వానికి పట్టింపు లేదు.

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న.

*తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 10(ప్రభాత వార్త)*



ఎన్నికల్లో అమలు కాని హామీలతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ, ఎన్నికలయ్యాక రైతులను, కార్మికులను, ఉద్యోగులను, అన్నివర్గాల ప్రజలను తుంగలో తొక్కిందని మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న తీవ్రంగా విమర్శించారు. బుధవారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్లపాటు రైతులకు కన్నీళ్లు రాకుండా కాపాడారని, ప్రజలందరు మెచ్చే విధంగా పరిపాలన చేసి ప్రజల కష్టాలను తొలగించారని గుర్తు చేశారు.ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను రోడ్డుమీదకు తోసివేసి, యూరియా కోసం గంటల తరబడి లైన్లలో నిలబెట్టే పరిస్థితి తీసుకొచ్చారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.అదే విధంగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెరో ఎనిమిది మంది ఎంపీలు గెలిచినా, రైతుల కష్టాలు, ప్రజల సమస్యలు పట్టించుకోకుండా, కేంద్రం చేసే పనులకు మాత్రమే ప్రభుత్వం మద్దతుగా నిలుస్తున్నారని మండల వీరన్న ధ్వజమెత్తారు. తక్షణమే రైతులకు యూరియా అందించాలని, రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## చాకలి ఐలమ్మ జీవితం నేటి యువతకు ఆదర్శం

### నేలకొండపల్లి మండల బిజెపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ వెల్లడి

*నేలకొండపల్లి,సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:*

చాకలి ఐలమ్మ జీవితం నేటి యువతకు ఆదర్శమని నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ వెల్లడించారు.బుధవారం నేలకొండపల్లి నందు మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక పెట్రోల్ బంక్ సెంటర్ నందు చాకలి ఐలమ్మ విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. నిజాం నవాబుకు, నవాబు తొత్తులైన భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ఎంతో క్రియాశీలక పాత్ర పోషించారని ఆయన చెప్పారు. తెలంగాణ భూ పోరాటానికి చాకలి ఐలమ్మ నాంది అన్నారు. చాకలి ఐలమ్మ పోరాటం ఎంతో స్ఫూర్తిదాయకమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు మన్నె కృష్ణారావు, బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షేక్. షరీఫుద్దీన్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవింద రావు, బాజా రామకృష్ణ, మండల ప్రచార కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం, బిజెపి మండల నాయకులు సయ్యద్ మోహినూద్దీన్, కందరబోయిన వెంకటరమణ, కళ్యాణం నాగేశ్వర్ రావు, కొండాహర్షవర్ధన్, పిట్టల సూరిబాబు, గెల్లా నాగసాయి, దేశబోయిన వేణుబాబు గుండెపోంగు క్రాంతి, కందరబోయిన గోపి, మూడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో డెంగీ కేసులు అన్నీ రికవరీ అయ్యాయి

### జిల్లాలో చికెన్ గున్యా, మలేరియా కేసులు నిల్ విధుల పట్ల వైద్య సిబ్బంది నిరక్ష్యం వహిస్తే సహించేది లేదు

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తరలింపు ఇప్పట్లో లేదు

### డియం అండ్ హెచ్ఓ డాక్టర్.కళావతిబాయ్ వెల్లడి

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:*

జిల్లాలో డెంగీ కేసుల బాధితులు అంతా కోలుకున్నారని, ఎలాంటి ప్రమాదం లేదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్. బి.కళావతిబాయ్ వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చెరువుమాధారం, పైనంపల్లి ఉప కేంద్రాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. రోగులకు వద్ద కు వెళ్లి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్యులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో డియం అండ్



హెచ్ఓ డాక్టర్ కళావతిబాయ్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతీ ఇంటింటిని సర్వే నిర్వహించినట్లు చెప్పారు.దాదాపు 3.11 లక్షల ఇళ్ల ను సందర్శించినట్లు చెప్పారు. వీటిలో 7.45 లక్షల మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. కేవలం 3,712 మందికి జ్వరాలు ఉన్నట్లు గుర్తించారన్నారు. జిల్లా వ్యాప్తంగా డెంగీ 155 కేసులు నమోదు కాగా వారంతా రికవరీ అయ్యారని చెప్పారు.చికెన్ గున్యా 4024 మందికి పరీక్షలు నిర్వహించగా ఒక్క కేసు కూడ నమోదు కాలేదన్నారు. అదే విధంగా మలేరియా 64,914 మందికి పరీక్షలు నిర్వహించగా పాజిటివ్ కేసు నమోదు కాలేదన్నారు. ప్రస్తుతం జిల్లాలో డెంగీ, మలేరియా, చికెన్ గున్యా అదుపులో ఉన్నట్లు ఆమె చెప్పారు.ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. మన ఆరోగ్యం, మన చేతుల్లో ఉన్న విషయంను ప్రజలకు తెలిసేలా చైతన్యం చేయాలని ఆమె చెప్పారు. గ్రామాలలో వాటర్ ట్యాంక్ లను శుభ్రం చేయటం, మంచినీరు కలుషితం కాకుండా అప్రమతంగా ఉండాలని చెప్పారు. పారిశుద్ధం పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె సూచించారు. నేలకొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను చెరువుమాధారం గ్రామంకు తరలించే విషయం ప్రస్తుతానికి లేదన్నారు. ఉన్న సబ్ సెంటర్ లో సౌకర్యం లేకపోవటం వలన అక్కడ నూతన భవనం నిర్మించిన తరువాతనే మార్చేందుకు చర్యలు తీసుకుంటామని అని చెప్పారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. వైద్య సిబ్బంది విధుల పట్ల నిరక్ష ్యం చేస్తే సహించేది లేదని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్.ఆర్.శ్రావణకుమార్, హెచ్ఇఓ బి.వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ ముసాయిదా తుది జాబితా విడుదల

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి మండలం లోని మండల ప్రాదేశిక నియోజకవర్గాల ముసాయిదా తుది జాబితాను బుధవారం అధికారులు విడుదల చేశారు. మండలం లోని 18 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించిన ముసాయిదాను ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాలను విడుదల చేశారు. 18 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించిన తుది ఓటర్ల జాబితా పోలింగ్ కేంద్రాల ముసాయిదాను 32 గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ప్రకటించారు. పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల తుది జాబితా ను విడుదల చేశారు. మొత్తం 49,533 ఓట్లు, 18 ఎంపీటీసీలు, 95 పోలింగ్ కేంద్రాలను ప్రకటించారు. ఎంపీటీసీ ముసాయిదా తుది జాబితాలను నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి శివ లు పర్యవేక్షి ంచారు.






## చాకలి ఐలమ్మ ఆశయ సాధన కోసం ఉద్యమించాలి

### నేలకొండపల్లి మండల సిపియం కార్యదర్శి కే.వి.రామిరెడ్డి పిలుపు!!

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:*

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆశయ సాధన కోసం ఉద్యమించాలని నేలకొండపల్లి మండల సిపియం కార్యదర్శి కె.వి.రామిరెడ్డి పిలుపు నిచ్చారు. బుధవారం నేలకొండపల్లి లోని రావెళ్ల సత్యనారాయణ భవనం నందు మండల సిపియం పార్టీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 40 వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత



చాకలి ఐలమ్మ చిత్రపటానికి సిపిఎం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం, జరిగిన సభలో మండల సిపిఎం కార్యదర్శి కే.వి.రామిరెడ్డి మాట్లాడుతూ నైజాం నిరంకుశత్వ విధానాలకు వ్యతిరేకంగా భూమికోసం, భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం జరిపిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ చూపిన తెగువ నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. తన పంట ఉత్పత్తులను అక్రమంగా దోచుకుంటున్న భూస్వాములు, పెత్తందారులు, దొరలకు వ్యతిరేకంగా అట్టడుగు వర్గాలందరినీ ఐక్యం చేసి ఉద్యమించారన్నారు. ఐలమ్మ వారసత్వాన్ని పునికి పుచ్చుకొని నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్య మించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం డివిజన్, మండల నాయ కులు పగిడికత్తుల నాగేశ్వరరావు, డేగల వెంకటేశ్వరరావు, మందడపు శ్రీనివా సరావు, కే.వి చారి, ఐద్వా మండల కార్యదర్శి బలుసు ప్రమీల, నాయకులు కూచిపూడి శ్రీదేవి, మున్నంగి లక్షి ్మ, ఎడవల్లి సైదమ్మ, లావణ్య, సామల మల్లికార్జునరావు, తన్నీరు రామారావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలను వెంటనే నిర్వహించాలి

### నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు డిమాండ్

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను వెంటనే నిర్వహించాలని నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం నేలకొండపల్లి లోని కర్నాటి కృష్ణయ్య భవనం నందు స్థానిక విలేకరులతో మారిశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న గ్రామాలలో గ్రామ పంచాయతీలకు పాలకవర్గాలు లేకపోవటం వగ్రామాలలో పరిపాలన అస్తవ్యస్తమైందని అన్నారు. గ్రామ పంచాయతీకి వచ్చే నిధులు రాక గ్రామ వ్యవస్థ కుంటిపడిపోయిందని చెప్పారు. గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ పాలన ఏర్పడిన తర్వాత ఎవరికి ఏం చెప్పాలో తెలియని స్థితిలో గ్రామ ప్రజలు ఉన్నారని అన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శుల పై ఆర్థిక భారం పడడంతో అప్పుల పాలౌవుతున్నారని ఆయన చెప్పారు. నిధులు లేక గ్రామలలో పారిశుద్ధ్య కార్మికుల జీతాలు లేక, గ్రామలలో వీధిలైట్లు



కొరత, పారిశుద్ధం కొరత ఎక్కువగా ఉన్నదని అన్నారు. ఇప్పటి వరకు ఎలక్షన్స్ జరపక పోవడం ప్రభుత్వ నిరక్ష ్యమ్లని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి గ్రామ పంచాయతీ ఎలక్షన్స్ జరిపించి గ్రామాలలో మంచి పాలన జరిగే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

# నిబంధనల ప్రకారం లేఔట్ అనుమతులు జారీ

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో లేఔట్ కమిటీ సమావేశం**



**ఖమ్మం కార్పొరేషన్ సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**

ఖమ్మం నగరంలో లేఔట్ అనుమతుల జారీ అంశంలో నిబంధనలు తూచ తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన లేఔట్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి పాల్గొన్నారు. పెండింగ్ ఉన్న లేఔట్ అనుమతులపై కలెక్టర్ సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ ఇతర లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించి, ప్రతి లే అవుట్ దరఖాస్తుకు సంబంధించి సంబంధిత శాఖల నుంచి రిమార్క్స్, అభ్యంతరాలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. ప్రస్తుతం ఉన్న దరఖాస్తుల ప్రాంతాలను సాంకేతికతను వినియోగిస్తూ జిల్లా కలెక్టర్ గతంలో అక్కడ ఏమైనా నీటి వనరులు ఉన్నాయా వంటి అంశాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... లేఔట్ అనుమతులను నిబంధనల ప్రకారం జారీ చేయాలని అన్నారు. చివరి నిమిషంలో నాలా కన్వర్షేషన్ సంబంధించి ఫీజు చెల్లింపులు చేసి సమావేశానికి తీసుకుని వచ్చిన ప్రతిపాదనలు మరోసారి పరిశీలించి పూర్తి స్థాయిలో అన్ని నిబంధనలు పాటిస్తున్నారో లేదో గమనించాలని కలెక్టర్ అన్నారు. లేఔట్ లో అప్రోచ్ రోడ్డు, అంతర్గత రోడ్లు ఉండాలని అన్నారు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన మేర భూమి లే ఔట్ లో కేటాయింపులు జరిగేలా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. లేఔట్ లో స్ట్రీట్ లైట్స్, సీవరేజి వ్యవస్థ, డ్రైనేజీ వ్యవస్థ త్రాగునీటి సరఫరా విద్యుత్ సరఫరా తప్పనిసరిగా ఉండాలని అన్నారు. లేఔట్ ప్రాంతం నీటి వనరులు, నీటి ప్రవాహాలకు నిర్దేశించిన దూరంలో ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. లేఔట్ ఆమోద ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని, నిబంధనలకు లోబడి మాత్రమే అనుమతులు జారీ చేయాలని, మనం జారీ చేసిన అనుమతులలోని నిబంధనలు అభివృద్ధి సమయంలో పాటిస్తున్నారా లేదా రెగ్యులర్ పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ కమిటీ సమావేశంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, సుడా సిపిఓ., పంచాయతీ రాజ్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఈఈ తానేశ్వర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ అధికారి శ్రీనివాసులు, తహసీల్దార్లు ఖమ్మం అర్బన్ సైదులు, ఖమ్మం రూరల్ రాంప్రసాద్, రఘునాథ పాలెం శ్వేత, ఇరిగేషన్ అధికారులు, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పంటలు పండేనా.. ఎండేనా..?

**చెరువు తూములు రెండూ రిపేర్లు**


**ఎండుతున్న పంటలు**

**దేవుడు కరుణించినా పూజారి కరుణించనట్టు పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు**

**అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 10**

మండలంలోని సుప్రసిద్ధ తుమ్మల చెరువు ఆయకట్టు రైతుల పరిస్థితి దేవుడు కరుణించినా పూజారి కరుణించనట్టు గా ఉంది. వర్షాలు లేవు అనుకుంటున్న సమయంలో వరుణ దేవుడు కరుణించి వర్షాలు కురిపించి చెరువులోకి నీళ్లు చేరిన నీరు అధికారులు అలసత్వంతో పంట పొలాలకు అందే పరిస్థితి లేదు. అసలే వర్షాలు లేటుగా పడటంతో ఖరీఫ్ సాగు కష్టమే అనుకుంటున్న తరుణంలో వరుస తుఫాన్ ల తో చెరువులోకి అనుకున్న స్థాయి కంటే ఎక్కువగానే నీరు చేరాయి. నీళ్లొచ్చాయి పంటలు పండుతాయి అన్న వీరి సంతోషం రోజుల్లోనే ఆవిరై పోయింది. చెరువు తూముల షట్టర్లు రిపేరు అయి ఆయకట్టుకు నీళ్లు అందకపోవడంతో పంటలకు నీళ్లు అందక ఎండిపోయే పరిస్థితి దాపురించింది. గత మూడు వారాలుగా పంటలకు నీళ్లు అందక ఎండిపోతున్నాయి. తలాపున కుండ వున్నా తాగటానికి నీళ్ళు లేవు అన్నట్లు చెరువులో 20 అడుగుల మేర నీళ్లు ఉన్నా రైతులకు ఉపయోగ పడట్లేదు. చెరువుకు వున్న ప్రధాన తూము, అలుగు తూము రెండు షట్టర్లు కూడా పనిచేయకపోవడంతో రైతులు పలుమార్లు అధికారులకు మొర పెట్టుకున్నా ఫలితం లేదు. చివరగా ఆయకట్టు రైతులు స్వతహాగా జేసీబీ వంటి యంత్రాల సహాయంతో మరమత్తులు చేయటానికి ప్రయత్నించి విఫలమైనారు. ఇరిగేషన్ క్రింది స్థాయి అధికారులు చేతులెత్తేసిన పరిస్థితి కనపడుతుంది. ఈ చెరువు ఆధారంగా అధికారికంగా 4500, అనధికారికంగా 6000 వేల వరకు సాగులో ఉన్న ఆయకట్టు రైతులు నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సంవత్సరం రైతుల పరిస్థితి ఉన్నంత అయోమయంగా గందరగోళంగా గతంలో ఎన్నడూ లేదు. ఆదిలోనే వర్షాలు వెనుకడుగు వేయడంతో వర్షాలు పడతాయా లేవా అనే సంకోచంతో ఉన్న రైతులకు వాతావరణ శాఖ ఇచ్చిన సమాచారం మేరకు లేటుగానే వర్షాలు పడటంతో ముదురునారులనే నాట్లు వేశారు. నాట్లు వేశాక యూరియా కొరతతో పంటకు సరైన సమయంలో ఎరువులను అందించలేక పడరాని పాట్లు పడుతున్న నేపథ్యంలో ఇప్పుడు ఈ తూముల షట్టర్ల రిపేర్ల తో సాగునీరుకు నానా తిప్పలు పడుతున్నారు. మమ్ములను పట్టించుకునే నాధుడే లేడా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం మొదట్లోనే అధికారులు తూములు సరిగా ఉన్నాయా లేవా అని సరిచూసి ఏమైనా రిపేర్లు ఉంటే చేపిస్తే బాగుండేదని ఇప్పుడు చెరువులో 20 అడుగుల నీళ్లు ఉన్నాయని ఈ సమయంలో రిపేర్లు చేయాలంటే అత్యాధునికమైన సదుపాయాలతోటే సాధ్యమని ఈ పరిస్థితి రాకుండా ముందే చూసుకుంటే బాగుండేదని వాపోతున్నారు. తుమ్మలచెరువుకు ఇంకో పక్కన పొంచి ఉన్న ప్రమాదం. ఒకవేళ భారీ వర్షాలు వచ్చి తుమ్మలచెరువుకి నీళ్లు అధికంగా వస్తే తూముల షట్టర్లు లేపి వరద నీళ్లు వదలటానికి అవకాశం కూడా లేక చెరువు కట్ట తెగే ప్రమాదం కూడా కలదు. కాకతీయుల కాలం నాడు కట్టిన చెరువు కట్ట ఇది. ఇంత బందోబస్తుగా ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎవరు కట్టలేరు అని కూడా ప్రజలు అనుకుంటున్నారు. ప్రమాదంసాగునీళ్లు అందించే విషయంలోక్షేత్ర స్థాయిలో ఉన్న అధికారుల దగ్గరనుండి సమాధానం సరిగా లేక, కాలయాపన జరుగుతుండటంతో ఇప్పటికి మూడు వారాలనుండి పంటలకు నీళ్లు లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఆయకట్టు రైతులు జిల్లా కలెక్టర్ ను, ఉన్నతాధికారులను కలవటానికి సమాయత్తం అవుతున్నట్లు సమాచారం.

నిండుకుండలా తుమ్మల చెరువు



రైతులు స్వయంగా షట్టర్ల రిపేర్లు ప్రయత్నిస్తున్న దృశ్యం





## స్వచ్ఛతపై ఎలాంటి రాజీ లేదు

**నిర్లక్ష్యం చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవు**

**మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య**

**10,11,12 డివిజన్లలో శానిటేషన్ కమిషనర్ పనుల పరిశీలన**

**ఖమ్మం కార్పొరేషన్ సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**

ఈరోజు మున్సిపల్ కమిషనర్ గారు 10, 11, 12 డివిజన్లలో పర్యటించి, డివిజన్‌లో జరుగుతున్న శానిటేషన్ పనులను మున్సిపల్ కమిషనర్ అభిషేక అగస్త్య బుధవారం స్వయంగా పరిశీలించారు. వర్కర్స్ అటెండెన్స్ ను స్వయంగా చెక్ చేసి, రోజు ఎంతమంది వర్కర్స్ వస్తున్నారు, బుధవారం ఎంతమంది వచ్చారు వాళ్ళు ఎక్కడెక్కడ పని చేస్తున్నారు అనేది అడిగి తెలుసుకుని వారు అక్కడ పని చేస్తున్నారా లేదా అనేది వెళ్లి చూశారు .ప్రజలతో నేరుగా మాట్లాడి, డోర్‌టుడోర్ చెత్త సేకరణకు ఆటోలు, ట్రాక్టర్లు క్రమం తప్పకుండా వస్తున్నాయా? మీ ఇంటి ముందు కాలువలు ఎప్పుడు శుభ్రపరిచారు? కాలువలు శుభ్రపరిచిన తర్వాత ఇంటి యజమానుల వద్ద సంతకాలు తీసుకుంటున్నారా లేదా? అన్న విషయాలను స్పష్టంగా అడిగి తెలుసుకున్నారు. 11వ డివిజన్‌లో కాలువ పక్కన పిచ్చిమొక్కలు, చెత్త పేరుకుపోయిన విషయం గమనించిన కమిషనర్ వెంటనే ఆ డివిజన్‌కి చెందిన జవాన్, సానిటరీ ఇన్‌స్పెక్టర్‌లను పిలిపించి, ఎప్పుడు శుభ్రం చేశారో చెప్పండి" అంటూ ప్రశ్నించారు. ఆ డివిజన్ జవాన్ , సానిటరీ ఇన్స్పెక్టర్ ఈసారి మళ్ల ఇలా చెత్త కనిపిస్తే మీపై కచ్చితంగా శాఖా పరమైన చర్యలు తీసుకుంటానని కమిషనర్ హెచ్చరించారు. ప్రతి జవాన్, శానిటరీ ఇన్స్పెక్టర్ తమ డివిజన్ పూర్తిగా శుభ్రంగా ఉంచే బాధ్యతతో పని చేయాలని, అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ మల్లయ్య జవాన్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పారదర్శకంగా గ్రామ పరిపాలనా అధికారుల కౌన్సిలింగ్

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**గ్రామ పరిపాలనా అధికారులకు పోస్టింగ్‌లు**

**పోస్టింగ్ కౌన్సిలింగ్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**

పైరవీలకు, ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా మెరిట్ పద్ధతిలో గ్రామ పరిపాలనా అధికారులకు కౌన్సిలింగ్ చేపట్టి, పోస్టింగ్ ఉత్తర్వులు జారీచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామ పరిపాలనా అధికారులకు నిర్వహించిన కౌన్సెలింగ్ కు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, రెవెన్యూ వ్యవస్థ పటిష్టానికి ప్రభుత్వం గ్రామాల్లో గ్రామ పరిపాలనా అధికారులను నియమించిందని అన్నారు. జిల్లాలోని 299 క్లస్టర్లలో గ్రామ పరిపాలనా అధికారుల నియామకానికి కౌన్సిలింగ్ చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో పరీక్ష ద్వారా 252 మంది అర్హులైన వారికి మెరిట్ ప్రకారం వారి స్వంత మండలం మినహాయించి, ఇతర ప్రదేశాల్లో ప్రభుత్వ నిబంధనల మేరకు పోస్టింగులు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజావాణి లో, గ్రామాల సందర్శన సందర్భంగా ఎక్కువగా భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు వస్తున్నాయని, వీటిని పరిష్కరించే బాధ్యత మనపై ఉందన్నారు. భూ భారతి చట్టం పటిష్ట అమలుకు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని, జిల్లా యంత్రాంగం నుండి సహకారం ఉంటుందని అన్నారు. ప్రభుత్వం సర్వీస్ రూల్స్ నోటిఫై చేస్తుందని, ప్రమోషన్లు, అన్ని ఫలాలు ఇవ్వనుందని కలెక్టర్ అన్నారు. పోస్టింగ్ ఎక్కడ వచ్చిన మంచి పని చేస్తే గుర్తింపు వస్తుందని, మంచిగా పనిచేస్తున్న వారిని ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. ఉత్తమ సేవలతో రెవెన్యూ శాఖకు, జిల్లాకు మంచి పేరు తేవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.